నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 20, మార్చి 2025 16 పేజీలు






# బడ్జెట్‌పై.. మిశ్రమ స్పందన

- ప్రతిపక్షాల పెదవి విరుపు
- విద్యా రంగాన్ని విస్మరించిందంటున్న విద్యార్థి సంఘాల నేతలు
- అంకెల గారడి బడ్జెట్ అంటూ విమర్శలు
- ప్రాధాన్యత రంగాలను విస్మరించారు
- బడ్జెట్ అద్భుతం అంటున్న అధికార పక్షం
- పలు రంగాలకు తగిన నిధులు కేటాయించామంటున్న ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టిన 202526 సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్ పై అధికార పక్షం అద్భుతమని అంటుండగా ప్రతిపక్షాలు మాత్రం పెదవి విరుస్తున్నాయి. ప్రాధాన్యత రంగాలను విస్మరించారని విమర్శిస్తున్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం బడ్జెట్లో నిధులు పెంచినప్పటికీ ప్రాధాన్యత రంగాలను విస్మరించారంటున్నారు. అధికార పక్షం మాత్రం ప్రాధాన్యత రంగాలకు సరిపడనిధులను కేటాయించి అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్ను ప్రవేశపెట్టామని బల్లగుద్ది చెప్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను చూసిన ప్రతిపక్ష నాయకులకు మింగుడు పడటం లేదని విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారు అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను పరిశీలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కోణాల నుండి ఆలోచన చేసి దూర దృష్టితో బడ్జెట్ ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క రూ.3, 04,965 కోట్ల తో బడ్జెట్ను సభకు సమర్పించారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు కాగా మూలధనవేయం రూ.36,504 కోట్లుగా మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారాన్ని కట్టబెట్టినందున ప్రజలకు జవాబుదారి తనంగా ఉంటూ పాలన సాగిస్తున్నామని అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని తాత్కాలిక దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పని చేస్తున్నామని రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటు న్నామని శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టేముందు మంత్రి బట్టి విక్రమార్క స్పష్టం చేశారు.



2 లో..

## చివరికి నీళ్లు లేక..
# తల్లడిల్లుతున్న రైతు

- మరో రెండు వారాలు నీరు ఉంటే పంట చేతికి ..
- బోరు, బావుల్లో ఇంకిపోయిన నీరు ..
- కుంటలు, చెరువులు కబ్జాతో భూగర్భ జలాలు అడుగంటే ..
- అధికారుల నిర్లక్ష్యంతోనే రైతులకు కష్టాలు ..
- కరువు మండలం గా ప్రకటించాలని రైతన్నల విజ్ఞప్తి

**మునుగోడు, ప్రభాతవార్త**

పచ్చని పొలాలతో కళకళలాడుతున్న వరి పంట... కంటికి రెప్పలా కాపాడుకున్న వరి పంట నేడు ఒక్కసారిగా నీరు లేక కళ్ళ ముందు ఎండిపోతుంటే రైతు కన్నీరు మున్నీరు అవుతున్నాడు.. అపచ్చుటి పంటను కాపాడుకునేందుకు రైతు పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాకపాయే.. చేతికిందే చి"వరి" దశలో నీరు తడి లేక రైతన్న తల్లడిల్లి పోతున్నాడు. మరో రెండు వారాలు ఊరికి నీరు అందించి కాపాడుకుంటే పంట చేతికి వస్తుందని రైతులు నానా తంటాలు పడుతున్నారు...వేసవి ప్రారంభంలోని భూగర్భ జలాలు అడుగంటి జలాల శాతం పడిపోయింది. మార్చి లోనే ఎండలు మండిపోవడంతో బావులు బోర్లు అడుగంటి



2 లో..



16వ పేజీలో..

# పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**త్రిపురారం, ప్రభాతవార్త:**

ప్రభుత్వ వైద్యం పై ప్రజలకు నమ్మకం కలి గించి, సమయపాలన పాటించి వారికి అందు బాటులో ఉంటూ వారికి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు పెద్దదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మందుల పంపిణీ, నిల్వల, ఓ పి, ఐ పి రోగుల, వైద్యుల, సిబ్బంది హాజరు రిజిస్టర్, గర్భిణీ స్త్రీల, కాన్పుల రిజిస్టర్ లతో పాటు పలు రికార్డుల ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# బడ్జెట్‌పై మిశ్రమ స్పందన

(మొదటి పేజీ తరువాయి..)

పలు ప్రతిపక్ష పార్టీల నాయకులు దుష్ప్రచారమే పనిగా పెట్టుకుని ప్రతి ప్రభుత్వ చర్యను భూతద్దంలో పెట్టి చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం రెండు పడకల గదుల ఇల్లు ఇస్తామని ప్రజలను నిరాశపర్చగా కాంగ్రెస్ ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇచ్చేందుకు పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకుగాను మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందిస్తున్నట్లు మంత్రి స్పష్టం తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 10 ఏళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు శాసనసభలో ప్రభుత్వం ప్రకటించింది. చైనా ప్లస్ వన్ వ్యూహం రాష్ట్రాన్ని గ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

హైదరాబాదులో వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నట్లు శ్రీశైలం నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉందన్నారు. 56 గ్రామాలు 765 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో దీని ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి బట్టి పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్లో వివిధ రంగాలకు కేటాయించిన నిధులను పరిశీలిస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు ప్రాజెక్టులకు ప్రయోజనము కలుగుతుంది. అదేవిధంగా రహదారుల అభివృద్ధి కూడా జరుగుతుంది. పంచాయతీరాజ్ శాఖకు రూ. 31,605 కోట్ల రూపాయలు కేటాయించింది. వ్యవసాయ శాఖకు రూ.24, 439 కోట్లు కేటాయించారు. విద్యాశాఖకు రూ 23,108 కోట్లు కేటాయించారు. మహిళ శిశు సంక్షేమ శాఖకు రూ.2,862 కోట్లు, పశుసంవర్ధకశాఖకు రూ. 1674 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ. 5, 734 కోట్లు కేటాయించారు. కార్మిక శాఖకు 900 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.40,232 కోట్లు కేటాయించారు. ఎస్టి సంక్షేమానికి 17 వేల 169 కోట్లు, బీసీ సంక్షేమానికి 11 వేల 405 కోట్లు కేటాయించారు. ఐటీ రంగానికి 774 కోట్లు, విద్యుత్ రంగానికి 21, 221 కోట్లు, వైద్య రంగానికి 12,393 కోట్లు, పురపాలక రంగానికి 17, 677 కోట్లు కేటాయించారు. నీటిపారుదల శాఖకు రూ.23,373 కోట్లు, రోడ్లు భవనాల శాఖకు 5907 కోట్లు, క్రీడలకు 465 కోట్లు, ఆరు గ్యారెంటీలకు రూ.56,084 కోట్లు కేటాయించారు. రైతు భరోసా కు 18 వేల కోట్లు ఇందిరమ్మ గృహాలకు రూ. 12,571 కోట్లు మహాలక్ష్మి పథకానికి 4305 కోట్లు గృహజ్యోతికి రూ.2, 080 కోట్లు కేటాయించారు. సన్నాలకు బోనస్ కింద 1800 కోట్లు గ్యాస్ సిలిండర్ రాయితీకి 723 కోట్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 600 కోట్లు రాజీవ్ యువ వికాసానికి 6000 కోట్లు ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి 100 కోట్లు కేటాయించారు.

కార్మిక శాఖకు సరిపడనిధులు కేటాయించలేదని చేనేత రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఐటీ రంగాన్ని కూడా సరిపడా నిధులు కేటాయించలేదని విద్యా వైద్య రంగాలను పూర్తిస్థాయిలో విస్మరించాలని ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శిస్తున్నారు. రోడ్ల భవనాల శాఖ కూడా సరిపడ నిధులు ఇవ్వలేదన్నారు. నేటికీ ఎన్నో గ్రామాలకు రహదారుల సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని దెబ్బతిన్న రహదారులు మరమ్మతులు జరిపించాలని కొత్త బ్రిడ్జిల నిర్మాణము చేపట్టాలని ఈ నేపథ్యంలో బడ్జెట్లో నిధులు సరిపడా కేటాయించలేదని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయి. క్రీడలకు కూడా సరిపడ నిధులు కేటాయించలేదని అంటున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలంటే క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తేవాలన్న తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్న ప్రభుత్వము క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు విద్యావంతులు పేర్కొంటున్నారు. 6 గ్యారెంటీ ల విషయంలో మాత్రం ప్రభుత్వము సరిపడనిధులు కేటాయించింది.

గ్యారంటీలు అమలు చేయకపోతే ప్రజల నుండి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఉద్దేశంతో గృహ జ్యోతి మహాలక్ష్మి సన్నాలకు బోనస్ గ్యాస్ సిలిండర్ రాయితీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా తదితర పథకాలకు ఆశించిన స్థాయిలో నిధులను కేటాయించి పథకాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వము నిర్ణయించిందని అధికార పార్టీ నేతలు అంటున్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా విస్మరించకుండా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అంటున్నారు. నేపథ్యంలోనే ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు బడ్జెట్లో ప్రాధాన్యత కల్పించామంటున్నారు.

### బడ్జెట్లో గ్రామపంచాయతీ మున్సిపల్, ఆశా వర్కర్స్, అంగన్వాడి వర్కర్ల జీతభత్యాల గురించి ప్రస్తావన లేదు : సిఐటియు

కార్మికుల కనీస వేతనాలను పూసేత్తకుండా బడ్జెట్ను ప్రవేశపెట్టారని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు. కార్మిక శాఖకు తక్కువ బడ్జెట్ కేటాయించారన్నారు.

### స్ఫూర్తిదాయకంగా బడ్జెట్ : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చకిలం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సామాజిక న్యాయం పాటిస్తూ ప్రజలకు ఆర్థిక స్థైర్యాన్నిస్తూ ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా ఉందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభలో బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి సూచిక అన్నారు. భారత రాష్ట్ర సమితి నాయకులకు కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు. క్షుణ్ణంగా అధ్యయనం చేసి బడ్జెట్ను రూపొందిస్తూ అతిముఖ్యమైన రంగాలైన ఎస్సీ సంక్షేమానికి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధికి వ్యవసాయము నీటిపారుదల విద్యుత్తు ఆరోగ్యం వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రోడ్స్ అండ్ బిల్డింగ్ శాఖకు పౌరసరఫరాల మైనార్టీ సంక్షేమ శాఖలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినట్లు రాజేశ్వరరావు స్పష్టం చేశారు.

గ్రామీణ పునరుద్ధరణ వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలపరచడం ప్రాథమిక సేవలపై సంపూర్ణ ప్రాధాన్యత ఇచ్చి విద్యా ఆరోగ్యం మహిళా సాధికారత యువజన సంక్షేమానికి సంబంధించి విస్తృత కేటాయింపులు జరపడం అనేది రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వము ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల వర్గాల అభివృద్ధి ధ్యేయంగా బడ్జెట్ కేటాయింపులు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి సమతుల్య పురోగతిని ఈ బడ్జెట్ నిర్దారిస్తుందన్నారు. ప్రణాళిక అమలు ద్వారా రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత ఎదిగేందుకు దోహదపడుతుందని రాజేశ్వరరావు అన్నారు.

### పెండింగ్ ప్రాజెక్టుల అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించలేదు : సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

ఇది ఇలా ఉండగా పెండింగ్ ప్రాజెక్టుల అభివృద్ధికి నిధులు సరిపడ కేటాయించలేదని రైతు రుణమాఫీ రైతు భరోసా రైతాంగానికి సబ్సిడీ ఇచ్చే విషయంలో ప్రాధాన్యత ఇవ్వలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. జాబు కాలెండర్ పూసే లేదన్నారు. మూసీ ఆధునికీకరణకు ప్రాధాన్యత ఇవ్వలేదని విద్య వైద్య రంగాలకు నిధులు స్వల్పంగా పెంచారన్నారు. బడ్జెట్లో చేతి వృత్తి దారులకు కేటాయింపులు చేయలేదని గొర్రెల కాపరులకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదని దళితుల సంక్షేమానికి సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని నాగార్జున రెడ్డి అన్నారు.

### విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో విస్మరించారు : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో విస్మరించారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. బుధవారం సూర్యాపేటలో 60 అడుగుల రోడ్డులో బడ్జెట్ ప్రజలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. నిరసన తెలిపారు. విద్యారంగం పట్ల ప్రభుత్వము సవతి తల్లి ప్రేమను చూపుతుందన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేయాలని చిత్తశుద్ధి ప్రభుత్వంలో లోపించిందన్నారు. నేటికీ ఎన్నో గురుకుల పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు అన్నారు. కొఠారి కమిషన్ పేర్కొన్నట్లుగా దేశ జీడిపిలో ఆరు శాతం కేంద్ర బడ్జెట్లో 10!! రాష్ట్ర బడ్జెట్లో 30!! నిధులు కేటాయించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం 7.57 నిధులు మాత్రమే విద్యారంగానికి కేటాయించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటున్నారని విమర్శించారు.

### నిరుద్యోగ యువత గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నిరుద్యోగ యువత గురించి ఒక్క మాట కూడా చెప్పలేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. దళితుల సంక్షేమం కోసం అంబేద్కర్ అభయ హస్తం ద్వారా దళితులను ఆదుకుంటామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో ప్రస్తావించలేదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి తగిన నిధులు కేటాయించకుండా మొండిచేయి చూపారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డిండి ఏఎంఆర్పి మూసి కాలువలకు ఏ మేరకు నిధులు కేటాయిస్తారు వేచి చూడాలి. నీటిపారుదల రంగానికి ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించినందున ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఆయా ప్రాజెక్టుల అభివృద్ధికి నిధులు కేటాయించే విషయం స్పష్టం కావాల్సి ఉంది. 3.11లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రధానమైన ప్రాజెక్ట్ డిండి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించాలి. అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన ఏదుల రిజర్వాయర్ నుంచి డిండికి నీటిని తీసుకొచ్చేందుకు ఈ ఏడాది జనవరిలోనే రాష్ట్ర ప్రభుత్వము ఆమోదం తెలిపింది. ప్రస్తుత బడ్జెట్లో నిధులు కేటాయిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకు పరిధిలో కాలువల ఆధునికీకరణకు కూడా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలి. బ్రాహ్మణ వెల్లంల కాలువల పూర్తికి నాగార్జునసాగర్ పెండింగ్ పనులకు పాత ఎత్తిపోతల పథకాలకు నిధులు నీటిపారుదల శాఖ కేటాయించనుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులకు 200 కోట్లు రూపాయలు పరిహారం రావాల్సి ఉంది. బునాది గాని కాలువ పిల్లాయిపల్లి ధర్మారెడ్డి మూసి కాలువల ఆధునీకరణకు నిధులు ఇస్తామని ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మంత్రులు ప్రకటించిన నేపథ్యంలో ఈ బడ్జెట్లో నిధుల కేటాయింపు తప్పనిసరి అయింది. సూర్యాపేట జిల్లాలో శ్రీరాంసాగర్ రెండో దశ చివరి ఆయకట్టు భూములకు నిరం అందించేందుకు కాలువల ఆధునికీకరణ కు చర్యలు చేపట్టాల్సి ఉంది. మహాత్మా గాంధీ యూనివర్సిటీ అభివృద్ధికై నిధులు కేటాయిస్తారని ఆశించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పలు ప్రాజెక్టుల అభివృద్ధికి వాటి పరిధిలో కాలువల మరమ్మతులకు ఆధునీకరణకు నిధులు కేటాయించారు. ఏది ఏమైనాప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ విషయంలో ప్రతిపక్షాలు మాత్రం అసంతృప్తిగా ఉండగా అధికార పక్షం మాత్రం బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని ప్రతిపక్షాలు చేసే విమర్శలు మానుకోవాలని అధికార పక్ష నేతలు అంటున్నారు.

# చి"వరి"కి నీరు తడిలేక తల్లడిల్లుతున్న రైతు..

(మొదటి పేజీ తరువాయి..)

పోయాయి. పొట్ట దశకు చేరుకునే సమయంలో చుక్క నీరు లేక పొలం నెర్రెలు బరిపోయింది. వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న రైతు పడిన కష్టానికి నష్టం వచ్చేసేలా ఉందని చేతికందే దశలో ఉన్న వరి పంటను రక్షించుకునేందుకు రైతులు అప్పులు చేసి కొత్తగా బోర్లు వేస్తున్నారు. వ్యవసాయ బావులను కూడిక తీత తీసిన ఫలితం లేకుండా పోతుంది. కొంతమంది రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు కొనుగోలు చేసి పంటకు ఊపిరి పోస్తున్నారు. అయినా సరే మీరు అందక ఎండిపోతున్న పంటను చూసి రైతు గుండెలు పగిలేలా కన్నీరు పెడుతూ పంటను పశుగ్రాసానికి ఉపయోగిస్తున్నారు.కౌలు పట్టినటువంటి రైతన్న కౌలు డబ్బులు ఎలా చెల్లించాలో తెలియని స్థితిలో పడ్డారు..నల్గొండ జిల్లా మునుగోడు మండలంలో ఈ యాసంగి సీజన్ లో 6270 ఎకరాలలో వరి, 857 ఎకరాలలో ఇతర పంటలను రైతులు సాగు చేస్తున్నారు. వేసిన పంటలలో సగానికి పైబడి పొట్ట దశలోకి వచ్చిన తర్వాత నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. ఎండిన పంటను చూసి రైతన్న ఒకవైపు కంటతడి పెడుతుంటే మరోవైపు మండల వ్యవసాయ అధికారులు ఎండిన పంటలపై సర్వేలు, పరిశీలన సాగిస్తున్నారు. యాసంగి ముందే వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తే ఇంతటి నష్టం జరిగేది కాదని రైతులు అధికారులపై మండిపడుతున్నారు. ఈ నష్టాన్ని భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి ఆదుకోవాలని మునుగోడును కరువు మండలంగా ప్రకటించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### కుంటలు, చెరువులు కబ్జాలతో భూగర్భ జలాలు అడుగంటే

అసలే మునుగోడు నియోజకవర్గం ఫ్లోరిన్ తో నిండి ఉంది. అందులో మునుగోడు మండల పరిధిలోని సాగు త్రాగు నీరు ప్రాజెక్టులు లేకుండా పోయింది.. ఇక్కడి ప్రజలు, రైతులు వర్షపు నీటిపై ఆధారపడి వ్యవసాయం సాగిస్తున్నారు... మండలంలోని కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామాలలో పలుకుబడి కలిగిన వాళ్లు చెరువులు కుంటలను కబ్జాలు చేసుకొని వర్షపు నీరు నిల్వ లేకుండా చేయడంతో పాటు వాటి ఆనవాలు లేకుండా చేశారు. అంతటితో ఆగకుండా ఇండ్ల నిర్మాణాలు కూడా చేపట్టారు. తద్వారా భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బావులు, బోర్లలో చుక్కనీరు లేకుండా ఇంకిపోయింది... ఇంత జరుగుతున్న మండలంలోని రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు మాకేం పట్టనట్లుగా వ్యవహరించడమే కాకుండా కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారు... నాటు వేసి వరి పైరులు పెరిగే కొద్దీ రోజురోజుకు నీటిని అందించే మోటార్ల ద్వారా నీటి ధార తగ్గుతూ వస్తుండడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది.. ఇదే మాదిరిగా చెరువులు, కుంటలు కబ్జాలు కొనసాగితే భూగర్భ జలాలు అడుగంటు పోయి రాను రాను నీరు లేక ఈ ప్రాంతం ఎడారిగా మారుతుందని రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి కబ్జాకు గురైన కుంటలను చెరువులను రక్షించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

### బోర్లు బంద్ అయ్యాయి : బొల్లం సైదులు రైతు



నా పేరు బొల్లం సైదులు మాది మండలంలోని కల్వలపల్లి గ్రామం నేను వ్యవసాయ రైతుని. మాకు నాలుగు ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూమి కలదు. అందులో వరి పంట వేశాను. నాకు రెండు బోర్లు ఉన్నాయి. పొట్టకు వచ్చే దశలో భూగర్భ జలాలు అడుగంటిపోయి సడన్ గా బోర్లు బంద్ అయ్యాయి. ఏం చేయాలో తెలియడు పరిస్థితిలో ఉన్నాను. ఎండిన వరి పొలాన్ని పశువులకు మేతగా ఉపయోగిస్తున్నాను. ప్రభుత్వం మా మండలాన్ని కరువుగా ప్రకటించి ఆదుకోవాలని కోరుకుంటున్నాను.

### చుక్క నీళ్లు కూడా రాలేదు : ఏరుకొండ శ్రీనివాస్



నా పేరు ఏరుకొండ శ్రీనివాస్ మండలంలోని చీకటిమామిడి గ్రామం చెంది నేను బీఈడీ, పీజీ పూర్తి చేశాను. మా నాన్న సంపాదించిన 4 ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూమి కలదు. మా భూమి తో పాటు మరో కొంత భూమిని కౌలు తీసుకొని వ్యవసాయం సాగిస్తున్నాను. గ్రామంలో కుంటలు అధికంగా ఉన్నాయి. కానీ అవి కబ్జాకు గురి కావడంతో వర్షపు నీరు నిల్వ లేకుండా పోయింది తద్వారా భూగర్భ జలాలు పడిపోయాయి. నేను 4 లక్షలు ఖర్చు చేసి 14 సార్లు బోర్లు వేశాను. అయినా ఒక్క చుక్క నీరు కూడా రాలేదు.

# యువతి పై దాడి, అత్యాచారయత్నం

### ముగ్గురిపై కేసు నమోదు

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 19, ప్రభాతవార్త :** యువతిపై దాడి చేసి శారీరకంగా కలవాలని బెదిరించి గాయపరిచిన కేసులో ఇద్దరు యువకులతో పాటు ఒక మహిళతో కలిపి ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి ముత్తయ్య బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణంలోని స్వామి రోజాకు బాధిత మహిళ స్నేహితురాలు అని ఆమెకు రోజా వల్ల తన స్నేహితుడు నూక తొట్టి ప్రమోద్ కుమార్ తో ఇటీవల పరిచయం ఏర్పడిందన్నారు. అలా ప్రమోద్ కుమార్ తో యువతీకి సాన్నిహిత్యం ఏర్పడిందన్నారు. ఇలా ఆమెతో స్నేహం పెంచుకొని ఈనెల 7న యువతి ని మధ్యాహ్న వేళ కలిసిన ప్రమోద్ కుమార్ మాట్లాడు కుందామంటూ చెప్పి అమాయకపు మాటలతో నమ్మించి పట్టణం లోని ఎస్ వి లాడ్జికి తీసుకువెళ్లి కబుర్లు చెబుతూ యువతికి మద్యం తాగించి మత్తులోకి జారుకోగానే ఆమె పై అఘాయిత్యం చేసి ఆమె తనతో నగ్నంగా ఉన్న ఫోటోలు సెల్ ఫోన్ ద్వారా చిత్రీకరించి తాను ఎప్పుడు రమ్మంటే అప్పుడు తన వద్దకు వచ్చి కలుస్తుండాలని అని లేకపోతే తనతో కలిసి ఉండగా తాను తీసిన ఆమె అశ్లీలం గా ఉన్న ఫోటోలు బయట పెట్టి పరువు తీస్తానని బెదిరించడం జరి గిందన్నారు. ఈ క్రమంలో కొన్ని రోజుల తర్వాత ఈనెల 18న యువతి స్నేహితురాలైన స్వామి రోజా నూక తోట్టి ప్రమోద్ కుమార్ తో పాటు మరొక స్నేహితుడు లచ్చిమల్ల హరీష్ తో కలసి బాధిత యువతిని సరదాగా అలా వెళ్లొద్దామంటూ కారులో ఎక్కిం చుకొని పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ ప్రాంతంలో ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి తీసుకు వెళ్లారన్నారు. అక్కడ రోజా బాధిత యువతిని నూక తొట్టి ప్రమోద్, లచ్చిమల్ల హరీష్ లతో శారీరకంగా కలవాలని కోరగా అందుకు ఆమె నిరాకరించడంతో ముగ్గురు కలిసి దాడి చేసి గాయపరిచారని బాధిత యువతి ఫిర్యాదు చేయగా నిందితులైన స్వామి రోజా, నూక తొట్టి ప్రమోద్ కుమార్, లచ్చిమల్ల హరీష్ లపై కేసును నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# క్రికెట్ సరదా.. ఓ యువకుడి ప్రాణం బలి

### విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు





**మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త** మధ్యాహ్న భోజన విరామంలో అటవిడుపుగా క్రికెట్ అడాలన్న సరదా..ఓ యువకుడి ప్రాణం బలి తీసుకోగా..మరో యువకుడిని తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలోకి నెట్టింది. ఈ విషాదకర ఘటన మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం సమీపంలోని అర్ఎస్ గోడౌన్స్ వద్దచోటు చేసుకుంది. మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాద్రిపాలెం పారిశ్రామిక వాడకు చెందిన చింతపల్లి పవన్ కళ్యాణ్(19), పూజ దుర్గలు అర్ఎస్ గోడౌన్‌లో పర్యవేక్ష కుడిగా, నంబర్‌బాయ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం సమయంలో సరదాగా క్రికెట్ అడేందుకు కాంపౌండ్ గోడ దూకేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో గోడ పైకి ఎక్కి చెట్టును పట్టుకున్నాడు. గోడపై భాగంలో 33 కెవి విద్యుత్ సరఫరా తీగలు ఉండడంతో , కండక్టర్ కేబుల్‌చెట్టుకు తగిలి విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌కు గురై పవన్ కళ్యాణ్ అక్కడికక్కడే మృతి చెందగా, దుర్గ తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన బంధువులు ఏరియా అసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నల్లగొండ కేంద్ర అసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా చేతికి అంది వచ్చిన కొడుకు విద్యుత్‌షాక్‌తో అకాల మృత్యువాత పడడంతో తల్లిదండ్రులు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# 28న భారీ బహిరంగ సభ

*హాలియా, ప్రభాత వార్త,మార్చి 19:*



అసెంబ్లీలో ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా నాగార్జున సాగర్ నియోజకవర్గం హాలియాలో ఈనెల 28న భారీ బహిరంగసభను నిర్వహిస్తున్నట్లు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్గొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు తెలిపారు. బుధవారం హాలియా లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం హాలియా మండల కన్వీనర్ రువ్వ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడం మాలలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హాలియా మండలంలోని మార్చి 28న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు సమావేశానికి ముఖ్య అతిథులుగా మాలల ముద్దుబిడ్డ చెన్నూరు శాసనసభ్యులు జి.వివేక్ వెంకటస్వామి, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి.చెన్నయ్య, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ సర్వయ్య,ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్లు, మాల ప్రజా ప్రతినిధులు, మాల మేధావులు, మాల మహిళ నాయకురాలు, విద్యార్థులు, కవులు, కళాకారులు, అంబేద్కర్ వాదులు, అందరూ ఈ సమావేశానికి వచ్చేసి ఎస్సీ వర్గీకరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించి మాలల భవిష్యత్ కార్యాచరణ నాగార్జునసాగర్ నియోజకవర్గము నుండి ప్రకటిస్తామన్నారు అదేవిధంగా మాలలకు నామినేటెడ్ పోస్టులలో తీవ్ర అన్యాయం జరుగుతుందని నామినేటెడ్ పోస్టుల్లో మాలలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాల బాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి జంగాల బిక్షం, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గండమాల్ల జానయ్య, మాల మహానాడు నల్గొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు అంగరాజు స్వర్ణలత, రిటైర్డ్ ఉద్యోగస్తుల నాయకులు రువ్వ అనంతరాములు, నిడమనూర్ మండల అధ్యక్షులు చింతమల్ల వెంకన్న, నిడమనూరు మండల కన్వీనర్ మండారి రామాంజనేయులు, హాలియా పట్టణ కన్వీనర్ రాయల వెంకన్న, పెద్దవూర మండల కన్వీనర్ మద్దూరి శ్రీను, తిరుమలగిరి మండల కన్వీనర్ జంగాల వీరేందర్, సాగర్ మున్సిపాలిటీ కన్వీనర్ కొచ్చర్ల నాగేందర్, మాల మహానాడు సీనియర్ నాయకులు మోటమర్రి సురేందర్ , తిరుమలగిరి మండల కో కన్వీనర్ జంగాల శ్రీను, సాగర్ మున్సిపాలిటీ కో కన్వీనర్ మేకల ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఆర్థిక ఇబ్బందులతో యువకుని ఆత్మహత్య

**కోదాడ, మార్చి 19, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కు చెందిన మాటేట్ రంజిత్ మినరల్ వాటర్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు మృతుని సోదరుడు పవన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

# పేకాట రాయిలు నలుగురిపై కేసు నమోదు

**మునగాల మార్చి19 ప్రభాతవార్త** పేకాట రాయలు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బరాకత్ గూడెం గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన నూకమళ్ళ ముత్తయ్య ఇంటి ఆవరణలో పేకాట ఆడుతున్నట్లుగా సమాచారం రాగా, సిబ్బందితో హుటాహుటిన చేరుకోగా వేప చెట్టు కింద నలుగురు వ్యక్తులు పేకాడుతూ పోలీసు ను చూసి అందులో ముగ్గురు వ్యక్తులు పారిపోగా, షేక్ లాలు అనే వ్యక్తి పట్టుపడడం జరిగిందని ఆయన తెలిపారు, పట్టుబడిన షేక్ లాలు స్నేహితులైన ముక్కర అంకారావు ,నూకమల్ల సుందరయ్య ,కొమ్ము వీరబాబులు మధ్యాహ్నం నుంచి పేకాట ఆడు తున్నట్లుగా ఒప్పుకున్నాడని అన్నారు. అతని వద్ద నుండి మూడు పేక బాక్సులను నాలుగు వేల రూపాయల నగదును, 2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు

**త్రిపురారం. ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ. వై. ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన భైరం దశరథ, బోనగిరి రమేష్ , ఇల్లందుల ఆనంద్, ఉప్పు రాజేష్ లు పేకాట ఆడుతున్న సమాచారం మేరకు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పేకాట స్థావరం పై దాడి చేసే క్రమంలో నిందితులు పారిపోవడానికి ప్రయత్నించారని పోలీసులు వారిని పట్టుకుని పంచుల సమక్షంలో పంచానామా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వారి వద్ద నుండి రూ 13,200/ నగదు మూడు సెల్ ఫోన్లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**మిర్యాలగూడ. మార్చ్ 19 ప్రభాతవార్త** కుటుంబ కలహాలతో ఫ్యాన్ కి ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో బుధవారం వెలుగులోకి వచ్చింది. టూ టౌన్ సీఐ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం.... ముడవత్ నాగు (35) అనే వ్యక్తి భార్య ప్రియ కూతురుతో కలిసి నివసిస్తున్నాడు. గత కొంత కాలంగా భార్య భర్త నడుమ మనస్పర్థలు ఉన్నాయి. కాగా మంగళవారం రాత్రి భార్య ప్రియ ట్యూషన్ నుండి కూతురిని ఇంటికి తీసుకొచ్చే సరికి భర్త నాగు బెడ్ రూం కి గడియ పెట్టి చీరతో ఫ్యాన్ కి ఉరి వేసుకున్నాడు. గమనించిన భార్య స్థానికుల సాయతో తలుపు తెరిచి వర్షిత హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మరణించాడు. తన కుమారుడి మరణానికి తన కోడలు ప్రియ ఆమె అక్క విజయ బావ సైదాలు కారణమని తండ్రి పంతులు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగార్జున తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించారు

**దేవరకొండ, మార్చి19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మానవ వనరుల అభివృద్ధిలో కీలకమైన విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించారన్ని బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేములరాజు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఒక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయకపోతే భవిష్యత్ తరాలకు ప్రభుత్వ విద్య అందని ద్రాక్ష అవుతుందన్ని పేర్కొన్నారు. రాష్ట్ర సర్కారు ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన బడ్జెట్ లో కేసీఆర్ రూపొందించిన కేజీ టు పీజీ గురుకుల విద్య ప్రస్తావన లేదని ఇప్పటికే గురుకుల విద్యార్థులు అనారోగ్యాల పాలవుతూ మానసిక సంఘర్షణకు లోనై ఆత్మహత్యలు చేసు కుంటున్నారని తెలిపారు. సమాజాన్నికి మేదవులన్ని, ఉన్నత విద్యావంతులను అందించే యూనివర్శిటీల అభివృధికి అరకొర నిధులు కేటాయించి ఏ విధంగా విద్యార్థుల మేదాసంపత్తిని బలోపేతం చేస్తారన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బడ్జెట్ అంకెల గారడీ తప్ప ఆచరణలో లేదన్ని విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేసే విధంగా బడ్జెట్ ఉన్నదని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు.



# మండలంలోని రైస్ మిల్లులలో ఆకస్మిక తనిఖీలు

**పెద్ద అడిశర్లపల్లి, మార్చి 19,ప్రభాతవార్త :** మండలంలోని అంగడిపేట, పీఏ పల్లి గ్రామాలలోని రైస్ మిల్లులను బుధవారం నాడు ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాహశీల్దార్ మాచన రఘునందన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, అంగడిపేట స్టేజి వద్ద ఉన్న సాయి తేజ రైస్ మిల్లు, పీఏ పల్లి మండల కేంద్రంలో ఉన్న గణేష్ రైస్ మిల్లులను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మిల్లులలో నిర్వహిస్తున్న రికార్డులను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెవీని త్వరగా పూర్తి చేయాలని మరి కొన్ని రోజుల్లో వడ్ల సేకరణ కార్యక్రమం మొదలయ్యే అవకాశం ఉందని, అందుకు తగ్గట్టుగా మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యం నిల్వల కు సరిపడా స్థలం సేకరణ ఉండేలా చూడాలని యాజమాన్లకు సలహాలు సూచనలు సూచించారు. గణేష్ రైస్ మిల్లు లో కస్టమ్ మిల్లింగ్ రైస్ వివరాల రికార్డులను పరిశీలించారు. అంగడి పేట సాయి తేజ రైస్ మిల్లు లో ఉన్న ధాన్యం నిల్వలను తనిఖీ చేశారు. ప్రతి 15 రోజులకు ఒకసారి రైస్ మిల్లుల్లో ఉన్న ధాన్యం నిల్వల, లెవీ పూర్తి చేసిన వివరాలను పౌర సరఫరాల శాఖ కు మిల్లర్లు సమర్పించాలని స్పష్టం చేశారు, నిబంధనల ప్రకారం ధాన్యాన్ని అందించాలని సూచించారు, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



# సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరు

నడిగూడెం, మార్చ్ 19, ప్రభాతవార్త:

నడిగూడెం మండల కేంద్రం లో సాయుధ తెలంగాణ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి ఘనంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ నాటి నైజాం సర్కార్ ని భూస్వాములని గడగడలాడించి వీర తెలంగాణ విముక్తి కోసం పోరాటం చేసిన మహిళ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని అన్నారు. కామ్రేడ్ స్వరాజ్యం భూమి కోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం తుది వరకు పోరాడిన దిశాలి



కామ్రేడ్ స్వరాజ్యమని బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. కామ్రేడ్ స్వరాజ్యం ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ ఎర్రజెండా ద్వారానే సమాజ మార్పు జరుగుతుందని ఆశించి ఒవక్క తుపాకి ఒవక్క ఎర్ర జెండా పట్టుకుని దళాలను ఏర్పాటు చేసి వీరోచితమైన పోరాటాన్ని చేసి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పేద ప్రజల కోసం రైతుల కోసం మహిళల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసి తన కుటుంబాన్ని పార్టీకి అంకితం చేసిన మహా యోధురాలు కామ్రేడ్ స్వరాజ్యం అని అన్నారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కొరట్ల శ్రీనివాస్, ఎస్కే లతిబాబు, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, కాసాని కిషోర్, మల్లెల వెంకన్న, వీరబోయిన సైదులు, శాఖ కార్యదర్శి అనంత కృష్ణయ్య, మామిడి వీరబాబు, తురక కనకం తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల రైతులను ఆదుకోవాలి



నడిగూడెం, మార్చి 19, ప్రభాతవార్త:

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో, గత పది సంవత్సరాలుగా పకృతి వైపరీత్యాలతో నష్టపోతున్న పండ్లతోటల రైతులను ఆదుకోవాలని పండ్లతోటల రైతు సంఘం రాష్ట్రనాయకులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం రామాపురంలో మామిడి తోటలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వరి తర్వాత రెండో పంటగా ఉన్న పండ్ల తోటలు, సాగవుతున్నాయని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 4 లక్షల ఎకరాలపైగా బత్తాయి, నిమ్మ ,మామిడి, సపోటా, బొప్పాయి, అరటి తోటలు సాగవుతున్నాయని, ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ రైతులకు ఇస్తున్న సబ్సిడీలు ఎత్తివేస్తూ ఉద్యానవన శాఖలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేయకుండా నిరక్ష ్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండ్ల తోటల రైతులకు అవసరమైన నర్సరీ, మార్కెట్, సౌకర్యం లేక తీవ్రంగా నష్టపోతున్నారని, నవంబర్ డిసెంబర్ నెలలో రావలసిన మామిడిపూతలు, ఫిబ్రవరి, మార్చి నెలలో రావడం వల్ల ,ఎండ తీవ్రతకు పూర్తిగా పూత, పిందె, రాలిపోతుందని ఎన్నిసార్లు మందులు స్ప్రే చేసిన ఫలితం లేకుండా పోతుందని మామిడి రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎకరాకు 50,000 పరిహారం అందించి పండ్లతోటల రైతులను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పండ్ల తోటల రైతులు ఏనుగుల రామారావు, వెంకటి, మెండేరామారావు , మధు, తోడేటి ఎంకన్న, మునగా గోవిందు శ్రీరాముల వెంకన్న, నారసాని ఎంకన్న, నేలమర్రి రాంబాబు వట్టే కొండలు, నడ్డి

## జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘ ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి



కోదాడ, మార్చి 19 ,ప్రభాతవార్త:

సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఓరుగంటి విజయలక్ష్మి ్మ పాండును నియమించినట్లు జిల్లా మహిళా సంఘ అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్ తెలిపారు బుధవారం పట్టణంలోని కె ఎస్ అపార్ట్మెంట్లో ఏర్పాటుచేసిన సమావేశంలో విజయలక్ష్మి ్మ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందుండేందుకు కృషి చేయాలన్నారు సేవారంగం, రాజకీయ రంగాలలో సైతం వైశ్య మహిళలు ముందుండాలని సూచించారు. తెలుగు విశ్వవిద్యాలయం పేరుకు పొట్టి శ్రీరాములు పేరును తిరిగి ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆంధ్రకు సంబంధించిన నాయకుల విగ్రహాలు, పేర్లతో ఉన్న వాటిని తొలగించకుండా తెలుగు విశ్వవిద్యాలయానికి గల పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ఆర్యవైశ్య జాతిని అవమానించడమేనన్నారు. తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునసమీక్షి ంచుకొని పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులను పట్టణానికి చెందిన పలువురు శాలువాలతో బొకేలతో సన్మానించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగు బండి రమాదేవి, డోగుపర్తి హైమావతి, అత్తులూరి శ్రీదేవి, అర్వపల్లి పద్మావతి ,ఆధారపు పద్మావతి, కామిశెట్టి శోభారాణి, భార్గవి, రాజేశ్వరి, రమా, విజయలక్ష్మి ్మ ,స్వాతి ,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధన పై దృష్టి సారించాలి



నడిగూడెం, మార్చి 19, ప్రభాతవార్త:

నడిగూడెం మండలం సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు, ఆటపాటలతో అలరించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్ష విధానం, అత్యధిక మార్కులు సాధించడంలో మెళకువలపై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దర్రా ఉపేందర్ తో పాటుగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు టెన్త్ పబ్లిక్ పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అలాగే విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. లక్ష ్యసాధనలో నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు అవగాహన

నడిగూడెం, మార్చి 19, ప్రభాతవార్త:



నడిగూడెం మండల సమాఖ్య కార్యాలయం లో బుధవారం మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం సైబర్ ఆధారిత అక్రమ రవాణా వంటి అంశాలపై వివో అధ్యక్షులకు ,వివో ఏ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆయా అంశాలపై అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణా విషయంలో జాగ్రత్తలు నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. రోజు రోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నందున గ్రామాల్లో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## మల్లు స్వరాజ్యం సేవలు చిరస్మరణీయం



మునగాల మార్చి 19 ప్రభాతవార్త

దివంగత కామ్రేడ్ మల్లు స్వరాజ్యం సేవలు మరువలేనివని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి .విజయలక్ష్మి ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నరసింహుల గూడెంలోతెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం భారతదేశానికి సమాజ మార్పులలో మహిళల హక్కుల పరిరక్షణలో అగ్రగామిగా నిలిచి సమాజానికి చేసిన సేవలకు అందరి మనసుల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. చిన్నతనంలోనే ఆమెకు సమాజసేవ పట్ల నిబద్ధత తో నిలబడి పేదల హక్కులు మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో సాయమ్మ , రేణుకా , నాగమ్మ , మణెమ్మ , సునీత తదితరులు పాల్గొన్నారు.

## మంచు కారణంతో వాహనదారులు ఇబ్బందులు.



చిలుకూరు మార్చి 19

కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం పలు మండలాలలో పొగ మంచు తెల్లవారుజాము నుండి మూడు గంటల వరకు దట్టమైన పొగ మంచు కురిసింది పొగ మంచు కారణంగా రహదారుల వెంట ప్రయాణించే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి కొద్దిసేపు వాహనాలను రోడ్డు పక్కన ఆపుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది దట్టమైన పొగ మంచుతో రహదారుల మీద ప్రయాణించే వాహనదారులు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

## పది పరీక్షల సమయంలో జిరాక్స్ తీయరాదు

మునగాల మార్చి 19 ప్రభాతవార్త



ప ది పరీక్ష సమ య ం లో జి రా క్స్ సెం ట ర్ల తీయరాదని తా సి ల్దా ర్ ఆంజనేయులు తెలిపారు. బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జిరాక్స్ సెంటర్ ,మీసేవ నిర్వాహకులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుంచి జరగనున్న పది పరీక్షల సమయంలో ఎలాంటి జిరాక్సు తీయవద్దని షాపులు బంద్ చేసి ఉంచాలన్నారు. మండల కేంద్రంలో ని జడ్పిహెచ్ఎస్ ,న్యూ ప్రజ్ఞా స్కూల్లో పది పరీక్షలు నిర్వహిస్తున్నందున ఎలాంటి మాస్ కాపీలకు పాల్పడకుండా ఉండేందుకు ముందస్తు హెచ్చరిక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎగ్జామ్స్ సెంటర్లో వద్ద 144 సెక్షన్ విధిస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ మీసేవ జిరాక్స్ సెంటర్ నిర్వాహకులు రాము, శర్మ , ముజబ్ , సంగిశెట్టి నరసింహారావు ఉపేందర్ అనంతుల . శ్రీను విజయ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## బీసీ ఎస్సీ ఎస్టీ బిల్లులు ఆమోదించడం హర్షనీయం

*మోత్కూర్ మార్చి 19 ప్రభాతవార్త*

గతంలో ఏ ప్రభుత్వం చేయని బీసీ రిజర్వేషన్ బిల్లు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడం బడుగు బలహీన వర్గాలు శాశ్వతంగా మరిచిపోదని మోత్కూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండగాని రామచంద్ర గౌడ్ అన్నారు మున్సిపాలిటీ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామిల్ రాష్ట్ర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం మాదిగల వర్గీకరణ చేసి యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా మూడు లక్షల రుణాలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతోమందికి విద్యా రాజకీయ ఉపాధ్యాయ అవకాశాలు పెరుగుతాయని ఆయన అన్నారు రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు,యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి మందుల సురేష్, మహిళ



కాంగ్రెస్ పట్టణ అధ్యాక్షురాలు అన్నెపు పద్మ, పొలినేని అనందమ్మ స్వామి రాయుడు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిషాల అనిల్, బయ్యని రాజు, గుండు శ్రీను, అన్నెపు నర్సింహా, పల్లపు సమ్మయ్య,కోమటి జనార్దన్, శేఖర చారి,గంజి మంగమ్మ, కోమటి మచ్చగిరి, అన్ని గ్రామ శాఖల అధ్యకులు పొడిచెడు పేలాపూడి మధు, సదర్శపూర్ పల్లెర్ల భాస్కర్, పాటిమాట్లా సల్ల యాదయ్య,దాచారం సురారం నవీన్, అనజీపురం బర్రె కృష్ణ, దత్తప్పగూడం గుండు యాదగిరి,పాలడుగు ఎడ్ల భాగవంత్, పనకబండ సుధగాని పాండు రాగిబావి రాంపక రాము, పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం

*భువనగిరి రూరల్ మార్చి 19 ప్రభాతవార్త:*

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించదంలో ప్రభుత్వం విద్యార్థులకు చేసిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ వందలాది మంది విద్యార్థులతో బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కాలేజీ నుంచి ప్రిన్స్ చౌరస్తా వద్దకి ర్యాలీగా వచ్చి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా రంగానికి కేవలం 5.5 శాతం అంటే 23108 నిధులు కేటాయించడం అన్యాయం అని రాజ్యాంగం లోని కోటరీ కమిషన్ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20!! నిధులు కేటాయించాలంటే కేవలం 5.5 శాతం నిధులు కేటాయించడం పట్ల తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు.ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ల ఊసే లేదని, ప్రభుత్వాలు చేసిన 10 లక్షల కోట్ల అప్పుల్లో విద్యారంగానికి ఒక్క రూపాయి కేటాయించలేదని, అప్పులు మాత్రం పేదలపై మోపుతున్నారని, బడ్జెట్లో సంక్షేమ హాస్టళ్లకు మెస్ చార్జీలు ఇస్తామన్న ఆలోచన చేయలేదని, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నిధులు కేటాయించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. మండలానికి



ఇంటర్నేషనల్ స్కూల్ అని, యూనివర్సిటీల అభివృద్ధి చేస్తామని చెప్పి మాట తప్పారని, కొత్త యూనివర్సిటీల ఊసే లేదని, భారత రాజ్యాంగంలో ఉన్న విద్యని వ్యాపారస్తుల చేతులో పెట్టి విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేశారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థిల సమస్యలను పరిష్కరించని ఎడల ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున మిలిటెంట్ ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ ర్యాలీలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, అనిల్, మధు, ఎండి నిహాల్, సిద్ధార్థ, వాసు, మణికంఠ, రమాదేవి, మల్లేశ్వరి, ఉదయ్ శ్రీ, విగ్నేశ్వరి, మనీషా, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

*అడ్డగూడూరు, మార్చి19 ప్రభాతవార్త*



: ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించడంపై వర్షం వ్యక్తం బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాణసంచా కాల్చి , స్వీట్లు పంపిణీ చేసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీ రాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జోజీ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు వెనుకబాటుతనానికి గురవుతున్నారని గ్రహించి సమగ్ర సర్వే చేయించి చట్టసభలో బీసీలకు 42రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ మూడు గ్రూపులుగా విభజించి బిల్లుకు ఆమోద తెలిపినందుకు సీఎం రేవంత్ రెడ్డికి బీసీ,ఎస్సీలు ఎల్లవేళలా రుణపడి ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, మహిళా అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మలక్ష్మయ్య, నాయకులు ఇటికాల చిరంజీవి, బాలెంల విద్యాసాగర్, పాశం సత్యనారాయణ, బాలెంల సైదులు, మందుల సోమన్న పొట్టేపాక బాలరాజు, వీరలక్షి మ్మ, వినోద, భూమమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కెహెచ్ఆర్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

*ఆత్మకూరు(ఎం) మార్చి 19 ప్రభాతవార్త:*



మండలంలోని కూరెళ్ళ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో పరీక్ష ప్యాడ్ లను కూరెళ్ళ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్, జిల్లా నాయకుడు ఉప్పల నరసింహ, మోతె నందా రెడ్డి, భాష బోయిన యాద మల్లయ్య, యువజన నాయకులు నిమ్మనగోటి నవీన్, బుర్ర సాయికుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ సుదీర్ఘ పోరాట ఫలితమే వర్గీకరణ సాధ్యం

*అడ్డగూడూరు, మార్చి 19, ప్రభాతవార్త:*

మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ బుధవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం యావత్ ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులకు, మాదిగ అమర వీరులకు అంకితమ వుతుం దన్నారు. వర్గీకరణ సాధనకు ఇన్నాళ్లు అలుపెరుగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ ప్రతి కార్యకర్తకు, ఉద్యమానికి వెన్నుదట్టి ప్రోత్సహించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



భువనగిరి వార్త



## విద్యార్థులకు పెన్నులు కంపాస్ బాక్సుల పంపిణీ

*మోత్కూర్ మార్చి 19 ప్రభాతవార్త*



విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి విజయాలు సాధించాలని తమ భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దుకోవాలని పల్లెర్ల వెంకన్న కళ్యాణి గుప్త జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి ఆకాంక్షి ంచారు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు పెన్నులు కంపాస్ బాక్సులను ఉచితంగా పంపిణీ చేశారు పల్లెర్ల వెంకన్న కళ్యాణి గుప్తా సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు కృషిచేసి మంచి ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షి ంచారు ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు అరవిందరాయుడు అంజయ్య రాంప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నేటి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే జిల్లాకలెక్టర్ రాక

*మోత్కూర్ మార్చి 19 ప్రభాతవార్త*

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కాకతీయులు నిర్మించిన ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం నిర్వహించే అగ్నిగుండాలుబ్రహ్మోత్సవాల కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్జె జే హనుమంతురావు రానున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్ర గౌడ్ కార్యవర్గ సభ్యులు బయని రాజు కోమటి మచ్చ గిరి తెలిపారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొవాల్సిందే కోరారు పాటిమట్ల మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ముగ్గు కార్యక్రమానికి గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామెల్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జె హనుమంతరావు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ తెలిపారు

## బడ్జెట్ లో విద్యారంగంపై నిరక్ష్యం

### బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్

*బీబీనగర్, మార్చి 19 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై బడ్జెట్ లో నిరక్ష ్య వైఖరి అవలంబించిందని బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 15!! విద్యా రంగానికి నిధులు కేటాయిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన పిదప కేవలం 7.57 శాతం కేటాయించి విద్యార్థులను మరోసారి మోసం చేసిందని అన్నారు. విద్యారంగానికి బడ్జెట్ లో ప్రభుత్వం 30!! నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లా పై సమితి తల్లి ప్రేమ కనపరుస్తుందని ఎద్దేవా చేశారు. . రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పై వివక్ష చూపిస్తున్నదని అన్నారు. కేవలం మంత్రులు ఉన్న జిల్లాలకు మాత్రమే ఇంటిగ్రేటెడ్ గురుకులాల పాఠశాలను మంజూరు చేసి యాదాద్రి భువనగిరి జిల్లాకు మంజూరు చేయకపోవడం మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. నిరుద్యోగ భృతి, 18 నిండిన ప్రతి అమ్మాయికి ఉచితంగా ఎలక్ట్రికల్ స్కూటీని ఇవ్వాలన్నారు. ప్రతి మహిళకు 2500, కళ్యాణ లక్షి ్మ షాది ముబారక్ ఒక లక్ష రూపాయలతో పాటు తులం బంగారం, గురుకులాల్లో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్ గ్రేషియా, విద్యార్థులకు పెండింగ్ ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలన్నారు. యువ వికాస్ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు, విద్యా భరోసా కార్డులు, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు, 420 హామీలు, దళిత కుటుంబాలకు 12 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

...ఎస్ఐ రామ్మూర్తి

*కొండమల్లేపల్లి,19మార్చి,ప్రభాతవార్త:*




యువత గంజాయి,డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ రామ్మూర్తి అన్నారు.బుధవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ,సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న భగత్‌సింగ్ స్మారక యువజన ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు,యువత డ్రగ్స్,గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.వాటి నిర్మూలనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.నేటి యువత కొద్దిమంది చెడు వ్యసనాలకు అలవాటుపడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. దేశంకోసం ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ స్ఫూర్తితో యువజన ఉత్సవాలు నిర్వహించడం,సే నో టూ డ్రగ్స్ నినాదంతో క్యాంపెయిన్ నిర్వహించడం అభినందనీయమన్నారు.ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు, యువత భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని,ఆయన రాసిన వ్యాసాలను చదవాలని పిలుపునిచ్చారు.దేశంలో భగత్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐ నాయకులు ,ఎస్ఎఫ్ఐ దేవరకొం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జెల్లెల ఇద్దిరాములు,బూడిగ వెంకటేష్,పొట్ల రాకేష్, దున్న రవి,రమావత్ రాజేష్;ఉప్పుల గణేష్,లతానియల్, పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

...కురుపాటి గణేష్



**చండూరు,19మార్చి,ప్రభాతవార్త:** అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప జేసిన సిఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్ మెంట్ జిల్లా వైస్ చైర్మన్ ,ఇందిరమ్మ కమిటీ చైర్మన్ కురుపాటి గణేష్ కృతజ్ఞతలు తెలిపారు.మాదిగ మాదిగ ఉప కులాల 30 ఏళ్ల చిరకాల ఆకాంక్ష ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ స్ఫర్తికి అనుగుణంగా జరిగిన ఎస్సీ వర్గీకరణబిల్లు ఆమోదంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ మాదిగ,మాదిగ ఉపకులాల తరుపున సిఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిదంగా మంత్రులు,ప్రజా ప్రతినిధులు,ఎమ్మెల్యే,ఉధ్యమాన్ని నడిపిన పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు పోవాలని కోరుకున్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

..ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి,19మార్చి,ప్రభాతవార్త:** దైవ చింతనలో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ కొండపై నెలకొన్న శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత బ్రహ్మోత్సవాలలో బుధవారం బాలు నాయక్ పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి ,తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి ఆశిస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని, ఆయురా రోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి,మాజీ ఎంపిఇప కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరెకుల నాగభూషణం,మాజీ జడ్పీటిసి మాస భాస్కర్,ఆలయ కమిటీ చైర్మన్ ఊరె లక్ష్మణ్,ధర్మకర్తలు ఎరుకల వెంకటయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు మునుకుంట్ల శేఖర్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

*మునుగోడు,19మార్చి,ప్రభాతవార్త:*



వేసవికంటే ముందే నీటి దాహార్తి ఏర్పడిందని, విషయాన్ని రామకృష్ణాపురం గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రామకృష్ణాపురం గ్రామానికి బోర్‌బండిని పంపించి బోర్ వేయించారు.ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో బోర్ వేయడం,విజయవంతం కావడంతో ఆ గ్రామస్తుల నీటీ దాహార్తి తీరింది.ఎమ్మెల్యే కృషితో నీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు,నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్,మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్, నాయకులు సాగర్ల లింగస్వామి,ఈద రాములు,దుబ్బ ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

*చింతపల్లి,19మార్చి,ప్రభాతవార్త:*



చింతపల్లి మండల పరిధిలోని పలు అభివృద్ధి ,నూతన పనులకు శంకుస్థాపన చేసేందుకు నేడు ఎమ్మెల్యే బాలునాయక్ విచ్చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిధి లోని కిష్టరాయినిపల్లి ,పికేపల్లి, మోదుగుల, మల్లేపల్లి, తక్కేలాపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించి,రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## హింగ్లామాత ఆలయ నిర్మాణానికి రూ.2,00009 విరాళం ప్రకటించిన

....బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ నాయక్



**కొండమల్లేపల్లి,19మార్చి,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కొర్ర తండా గ్రామ పంచాయతీలో కొలువుదీరుతున్న హింగ్లామాత ఆలయ నిర్మాణానికి తనవంతుగా 2లక్షల 9 రూపాయల విరాళాన్ని బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ బుధవారం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం రమేష్ నాయక్ మాట్లాడుతూ హింగ్లా మాత కరుణా కటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.హింగ్లామాత చాలా శక్తివంతమైన దేవత అని,నల్లగొండ జిల్లాలో ఎక్కడాలేని విదంగా కొర్రతండాలో హింగ్లామాత గుడి నిర్మించడం చాలా సంతోషకమన్నారు. అదేవిదంగా హింగ్లామాత ఆశిస్సులు నియోజకవర్గ ,తండా ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడి బావోజి ఖంద్యనాయక్, గోపాల్‌నాయక్, పూజారిలు లక్కిరామ్,తుల్సి రామ్,తండా పెద్దలు బాగుడు, కొమ్మ్య, ఛత్రియ, నామ,మొత్య,తనేశా,నాను,శంకర్,హితిరం,గొర్య తండా మాజీ సర్పంచ్ లచ్చిరాం,యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగరాజు నాయక్, యువ నాయకులు చైతన్య నాయక్,గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ సిబ్బంది ప్రతిరోజు జిపిలను సంద్శించాలి

ఎంపిడివో బి.యాదగిరి

**చండూరు రూరల్,19మార్చి,ప్రభాతవార్త:** ఉపాధిహామీ సిబ్బంది ప్రతి రోజు ప్రతి గ్రామ పంచాయతీలో 100 కూలీల రిపోర్టు ఉండేలా చూడాలని, తక్కువగా రిపోర్టు చేస్తున్న జిపిలను ప్రతి రోజు సందర్శించాలని ఎంపిడివో బి. యాదగిరి సిబ్బందికి సూచించారు. బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీలో కూలీలు 100 రోజుల పని దినాలు ఉండేలా చూడాలని,అంతకంటే తక్కువగా ఉన్న మండలంలో బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రతి మండలంనుండి లేబర్ రిపోర్టు సరిగ్గా ఉండాలని,సోషల్ ఆడిట్ ఫారాలకు సంబందించి జిల్లా కార్యాలయం ఇచ్చిన తేదీల్లో పూర్తి రిపోర్టులతో వచ్చి ఆడిట్ ఫారాలను క్లియర్ చేయాలన్నారు.గ్రామ పంచాయతీ నర్సరీల పర్యవేక్షణ ప్రతి ఈజిఎస్ సిబ్బంది చేయాలని,ఎప్పటికప్పుడు నర్సరీల్లో వందశాతం జర్మినేషన్ ఉండేటట్లు ప్రతి సిబ్బంది బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

...గడ్డం సురేందర్



**చింతపల్లి,19మార్చి,ప్రభాతవార్త:** విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు కీలకమని ,ప్రతి విద్యార్థి తమ సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైందని,మంచి ఫలితాలు సాధించాలని తీదేడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గడ్డం సురేందర్ అన్నారు.మండల పరిధిలోని తీదేడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులనవీడ్కోలు కార్యక్రమం బుధవారం ఆయన అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేందర్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు.భవిష్యత్తుకు టెన్త్ పరీక్షలే కీలకమన్నారు.ప్రతి ఒక్కరూ కృషి పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు హాల్‌టికెట్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్,ఎస్ఎంసి చైర్మన్ మొరుపోజు రాజేశ్వరి,ఉపాధ్యాయులు పద్మ,వాసుదేరెడ్డి, శ్రీరాములు, పద్మ,శ్రీరాములు,దేవకుమార్,రాంరెడ్డి, విష్ణు కంత,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నాగిళ్ల నరసింహకు సన్మానం

*చండూరు రూరల్,19మార్చి,ప్రభాతవార్త:*



తుమ్మలపల్లి రామలింగేశ్వరస్వామి జాతరలో భాగంగా బుధవారం వాకర్స్ కమిటీ అధ్యక్షులు,ఆర్ ఎంపిల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు డా.నాగిళ్ల నరసింహకు దేవాలయ కమిటీ చైర్మన్ గున్‌రెడ్డి రమ్యరామలింగారెడ్డి,డైరెక్టర్ బోయపల్లి రాములు,ఆలయ అర్చకులు కారువంగా నరసింహశర్మలు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో నాగిళ్ల యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# హైవేపై ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్





**కట్టంగూర్,మార్చి 19, ప్రభాతవార్త** జాతీయ రహదారి 65పై ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్ తెలిపారు. ప్రమాదాల నివారణ చర్యలపై ఎన్ హెచ్ ఏఐ అధికారులతో కలిసి మండల కేంద్రంలో ప్రమాద ప్రాంతాలుగా గుర్తించిన నల్లగొండ క్రాస్ రోడ్డు, కురుమర్తి క్రాస్ రోడ్డు ప్రాంతాలను బుధవారం జిల్లా ఎస్పీ పరిశీలించారు. నల్లగొండ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న వంతెన వద్దకు రాగానే ఆరు లైన్లుగా ఉన్న రోడ్డు నాలుగు లైన్లుగా ఉండడాన్ని గుర్తించడంతోపాటు ద్విచక్ర వాహనదారులు, ఆటో వాలాలు రాంగ్ రూట్లో వస్తుండడాన్ని గుర్తించి ప్రత్యాన్మయంపై చర్చించారు. క్రాస్ రోడ్ వద్ద ఉన్న వంతెన ఇరుకుగా ఉన్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వంతెన కింది నుండి రోడ్డు నిర్మించి నల్లగొండ రోడ్డులో కలిపి తద్వారా ప్రమాదాలు నివారించే దిశగా రోడ్డు నిర్మించాలని ఎన్ హెచ్ఎఐ అధికారులకు సూచించారు. నల్లగొండ క్రాస్ రోడ్డు వద్ద హైవేపై హైదరాబాదు నుండి వచ్చే వాహనాలు అతివేగంగా వస్తుండడాన్ని గమనించి క్రాస్ రోడ్డుకు 500 మీటర్ల ముందు పోలీస్ స్టేషన్ దాటిన తర్వాత వాహనాల వేగాన్ని నియంత్రించేలా రోడ్డుపై ఎర్ర రంగు జీబ్రా లైన్లను ఏర్పాటు చేయాలని, అంతేగాక నల్లగొండ క్రాస్ రోడ్డు వద్ద లైటింగ్, రెడ్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కురుమర్తి క్రాస్ రోడ్డు వద్ద నుండి పలు గ్రామాల ప్రజలు హైవేపై రాంగ్ రూట్లో కట్టంగూరు వైపు వస్తుండడాన్ని గమనించి ఆ రూట్ లో నుండి ఎన్ని గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారో అన్న వివరాలను అడిగి తెలుసుకుని ప్రమాదాలను నివారించేందుకు కురుమర్తి క్రాస్ రోడ్డు నుండి కట్టంగూర్ లోని సర్వీసు రోడ్డు వరకు హైవే పక్కన వెంటనే మట్టి రోడ్డు నిర్మించి రాకపోకలు జరిగే విధంగా చూడాలని కోరారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి తో పాటు జిల్లా గుండా వెళుతున్న అన్ని హైవేలో ప్రమాదం జరిగేందుకు ఆస్కారం గల ప్రదేశాలను గుర్తించి ప్రమాద రహిత చర్యలను తీసుకుంటున్నట్లు చెప్పారు. హైవేలపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను స్థానిక ఎస్సైలు ప్రత్యేక దృష్టి ఉంచి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్పీ వెంట ఎన్ హెచ్ ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, నల్లగొండ డి.ఎస్.పి కె. శివరామిరెడ్డి, శాలిగౌరారం సిఐ జి. కొండల్ రెడ్డి, డీటీఆర్ బీ సీఐ పి. అంజయ్య, కట్టంగూర్ ఎస్సై ఎం. రవీందర్ లు ఉన్నారు.

# క్రమశిక్షణతోనే లక్ష్యసాధన సాధ్యం

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రసన్నరాజ్

*కట్టంగూర్,మార్చి 19, ప్రభాతవార్త*



విద్యార్థులు లక్ష ్యం సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల ముఖ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కట్టంగూరు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసన్న రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షి ంచారు. పదో తరగతి ఫలితాల్లో మండల ప్రథమ, ద్వితీయ ర్యాంకులు పొందిన విద్యార్థులకు నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, మాజీ సర్పంచ్ ముప్పిడి యాదయ్య, నాయకులు చిట్యాల రాజిరెడ్డి, మేకల రమేశ్, తండు సోములు, నిమ్మనగోటి శివ, ఊటుకూరు నాగయ్య, ఉపాధ్యాయులు మహాలక్ష్మి ్మ, బి.నీరజ, అంథోని, సునంద, పంతంగి విఠల్ కుమార్, యం.ఏ.గఫూర్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పామన్ గుండ్లలో....

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. కట్టంగూరు మండలం పామనగుండ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం. శ్రీలత గారితో కలిసి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు ఇతర సామాగ్రిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యానారయణ, మధు, పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు, రాఘవాచారి, ఆలిం ,పండరి, జయరాణి,సుధీర్ కుమార్ ,శ్రీనివాస్ పాల్గొన్నారు




# వరికి ప్రత్యామ్న పంటలు వేయాలి

## : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*చిట్యాల, మార్చి 19, ప్రభాతవార్త*



భూగర్భ జలాలు తగ్గడం వలన రైతులు వరికి ప్రత్యమ్న మెట్ట పంటలను వేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి సూచించారు. బుధవారం మున్సిపల్ లోని కొంతం సత్తిరెడ్డి వ్యవసాయ క్షేత్రం సందర్శించి రైతు సాగు చేస్తున్నటువంటి పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నీటి వనరుల గురించి, నీటి సంరక్షణ కొరకు రైతు తీసుకుంటున్న జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో భూగర్భ జలాలు తగ్గడం ద్వారా వరి పంట వేసిన రైతులు ఇబ్బంది పడుతున్నారని, దానిని దృష్టిలో ఉంచుకుని వచ్చే వాన కాలం నుండి వరి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి వినియోగించుకుని మెట్ట పంటలు, పండ్లు కూరగాయలు సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఉన్న నీటి వనరులను కాపాడుకోవడానికి ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేసుకొని, సూక్ష ్మ బిందు సేద్యం ద్వారా పంటలను సాగు చేసుకునే విధంగా రైతులను సమాయత్తం చేసే దిశగా ఆదర్శ రైతు సత్తి రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఇన్చార్జ్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్ గిరిబాబు, చిట్యాల హార్టికల్చర్ ఆఫీసర్ శ్వేత, ఏఈఓలు కృష్ణ కుమారి మనిషా, వాసుదేవ రెడ్డి, చిట్యాల ఎండిఓ జయలక్షి ్మ, మున్సిపల్ కమిషనర్ వీరేందర్ రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

**అధికారంలోకి రాగానే 42 శాతం రిజర్వేషన్ తో బీసీలకు న్యాయం**

**ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే**

**ఎమ్మెల్సీ డిసిసి అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్**

**సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీ లకు పాలాభిషేకం**

**నల్గొండ ప్రభాత వార్త మార్చి19** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదం తెలపడంతో హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నల్గొండ పట్టణంలో సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశానుసారం ఖిమేం ఎంతో మాకు అంతఖి అన్న విధంగా బీసీలకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. దేశంలో మొట్టమొదటిసారి ఎస్సీ వర్గీకరణకు శాసనసభలో ఆమోదం తెలిపిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు బీసీల రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణపై మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను అమలు చేస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. శాసనసభలో బీసీల రిజర్వేషన్ 42 శాతం, ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడంతో ఇకనుంచి ఆ వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించడంతోనే నాలాంటి సామాన్య కార్యకర్తకు ఎమ్మెల్సీగా అవకాశం దక్కిందని ఈ సందర్భంగా శంకర్ నాయక్ తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష ్మయ్య మాట్లాడుతూ శాసనసభలో ఈ రెండు బిల్లులకు ఆమోదం తెలపడంతో అణగారిన వర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకొని బిల్లులు ఆమోదింప చేశారని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి,దామోదరం రాజనర్సింహలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు గండి చెరువు వెంకన్న గౌడ్, ప్రాంతీయ రవాణా శాఖ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు దుబ్బ అశోక్ సుందర్,కత్తుల కోటి, పోలే జయ కుమార్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పాదం అనిల్, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, పిల్లి రమేష్ యాదవ్, పెరిక హరిప్రసాద్, వజ్జ రమేష్ యాదవ్, నాగేశ్వర్ రావు,కిన్నర్ అంజి, తోల కొప్పుల గిరి,సైదిరెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రబడ్జెట్లో అన్ని వర్గాలను మోసం చేసింద్రు

హుజూర్‌నగర్ రూరల్,మార్చి 19,ప్రభాతవార్త:



ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన ఆరు గ్యారెంటీల అమలకు,పేదల సంక్షేమానికి పాతరేసేలా రాష్ట్రబడ్జెట్ ఉందని హుజూర్‌నగర్ మాజీ జెడ్పిటిసి,నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మండలంలోని కరక్కాయలగూడెం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సైదిరెడ్డి మాట్లాడుతూ కొత్తసీసాలో పాతసారా లాగా అంకెల గారడీతో కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ పేద ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు.ఎన్నికలప్పుడు చెప్పిన మహిళల కు 2500 రూపాయలు ,రుణమాఫీ,కల్యాణలక్ష్మి పథకంతో పాటు తులంబంగారం,ఆటోకార్మికులకు రూ12 వేలు,వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న12 వేల రూపాయల,అంబేద్కర్ అభయహస్తం,రాజీవ్ యువవికాసం,వృద్ధులకు వికలాంగులకు ఇస్తున్న ఆసరాపెన్షన్ల పెంపు కోసం నిధులు కేటాయించకుండా అన్ని వర్గాలను అన్యాయం చేసేలా బడ్జెట్ తో రాష్ట్రప్రజలను మోసం చేశారని చెప్పారు. పాఠశాల విద్యకు పాక్షికంగా నిధులు కేటాయించి యూనివర్శిటీలను గాలికి వదిలేసారన్నారు.బడ్జెట్ లో కులవృత్తుల కు ప్రోత్సాహకాలు,రెండులక్షల ఉద్యోగాల ప్రస్తావన లేదన్నారు. ఆశవర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తోపాటు బడ్జెట్లో అన్ని శాఖల ఉద్యోగులను ప్రభుత్వంమోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అదికారం లోకి వచ్చినంక రుణమాఫీ జరగక రైతుభరోసా అమలుకాక రైతులు వేసిన పంటలకు సాగునీరు అందక దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉందన్నారు. ఇప్పటికే 480 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.అవగాహన రాహిత్యంతో రాష్ట్రానికి రావలసిన ఆదాయంలో 70000 వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోవాల్సి వచ్చిందన్నారు.కేసిఆర్ పాలనలో అన్నిరంగాల్లో ముందంజ లో ఉన్న రాష్ట్రం రేవంత్ పాలనలో ఆత్మహత్యల తెలంగాణా గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.సమావేశంలో మాజీ సర్పంచ్ కీత జయమ్మ దనమూర్తి ,మల్లెపల్లి వీరబాబు, చింతకుంట్ల శ్రీనివాస్,కీత కృష్ణమోహన్,వీరమల్ల సుందరయ్య తదితరు లుపాల్గొన్నారు.

## దొరల కుటుంబంలో పుట్టి...దొరతనం పైన తిరుగుబాటు చేసిన వీరవనిత మల్లు స్వరాజ్యం



హుజూర్‌నగర్ రూరల్,మార్చి19,ప్రభాతవార్త:

దొరల కుటుంబంలో పుట్టి... పీడిత ప్రజలకోసము దొరస్వామ్యంపైనే తిరుగుబాటు జెండా ఎత్తిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతిని మండలంలోని అమరవరం గ్రామంలో సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సంధర్బంగా హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం ఎనలేని పాత్ర పోషించారని చెప్పారు. పదహారేళ్లకే భూమి,భుక్తి,విముక్తి కోసం బందూక్ చేతపట్టి నిజాంసర్కారు కు వ్యతిరేకంగా పోరాడి రజాకార్ల పాలిట సింహస్వప్నమయ్యారన్నారు. నిజాంపాలనకు ఎదురొడ్డి తుపాకీ పట్టిన మొదటి మహిళగా సాయుధ పోరాటంలో ముందుండి నడిపించారని అన్నారు. సాయుధ పోరాటం అనంతరం మద్యపానం నిషేధం, సారా వ్యతిరేక ఉద్యమంలో స్వరాజ్యం పాత్ర గణనీయమని చెప్పారు.91ఏళ్ల వయోభారంలోనూ పీడిత ప్రజలకోసము పనిచేస్తూనే అమరులయ్యారని అన్నారు.నివాళులు అర్పించిన వారిలో షేక్ సైదా,నూకల లక్ష్మీనరసమ్మ,మాడూరి నరసింహచారి, తంగెళ్ల గోపరాజు, తేనె సీతారాములు,కందుల వీరస్వామి,మీరా,వీరస్వామి,శ్రీను, పున్నయ్య, ముక్కంటి, ఉప్పరాజు, మహేష్,వీరస్వామి,నరసింహారావు ఉన్నారు.

## రియల్ఎస్టేట్అసోసియేట్ కమిటీ ఇఫ్తార్ విందు

నేరేడుచర్ల మార్చి19 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జాన్ పహాడ్ రోడ్ లోని పెద్ద మసీద్ లో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రియల్ ఎస్టేట్ కమిటీ అసోసియేట్ అధ్యక్షుడు రమావత్ పాండు నాయక్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ముస్లిం మసీద్ పెద్దలు ఇబ్రహీం, మదార్ సోహాబ్, ముక్తుల సోయాబ్, ఖదీర్ ఖాజా, హుస్సేన్, రియల్ ఎస్టేట్ కమిటీ సభ్యులు కొణతం చిన్న లచ్చిరెడ్డి, కత్తి సైదిరెడ్డి, నెట్టే సైదయ్య, ఇంజమూరి చందు తదితరులు పాల్గొన్నారు

## ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానం



నేరేడుచర్ల, మార్చి 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో ఏప్రిల్ 3న నిర్వహించే శ్రీ సీతారామచంద్ర స్వామి, జీవధ్వజ, ముత్యాలమ్మ, ఆంజేయస్వామి విగ్రహ ప్రతిషమహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డిలకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేశ్ బాబు ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య, బి ఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్, సుదర్శన్, లకమల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## పాలానికి నీళ్ళు పెట్టడానికి వెళ్ళి కూలి మృతి

గరిడేపల్లి, మార్చి 19, ప్రభాతవార్త :



పొలానికి నీళ్ళు పెట్టడానికి వెళ్ళి రైతు కూలి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల పొనుగోడు గ్రామానికి చెందిన నేలపట్ల సైదులు(32) బుధవారం ఉదయం తాను జీతం ఉన్న కటకం గోపయ్య పొలం వద్ద వరి పొలానికి నీళ్ళు పెట్టేందుకు వెళ్ళాడు. అక్కడ తెగి పడి ఉన్న ఎల్‌టి లైన్ చూసుకోక ఆ వైరుకు ప్రమాదవశాత్తు తన కాలికి తగిలి కరెంట్ షాక్ కొట్టి అక్కడికక్కడే చనిపోయాడు. సైదులు అన్న నేలపట్ల గురుమూర్తి ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ చలికంటి నరేష్ తెలిపారు.

## మానవ అక్రమ రవాణా అరికడదాం

గరిడేపల్లి, మార్చి 19, ప్రభాతవార్త :



కలిసి కట్టుగా మానవ అక్రమ రవాణాను అరికడదామని, మానవ అక్రమ రవాణా చేసే సంస్థల ఆటకట్టించేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ పిలుపునిచ్చారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సంఘమిత్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బాలలు అక్రమ రవాణాకు గురవుతున్నట్టు గమనిస్తే డయల్ 100, లేదంటే చైల్డ్ లైన్ 1098, ఉమెన్స్ హెల్ప్‌లైన్ 181 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. మానవ అక్రమ రవాణా అరికట్టడంలో స్వచ్ఛంద సంస్థలు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు అమలులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీలు సుజాత, పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



నేరేడుచర్ల మార్చి 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు వాసవి క్లబ్ ఆరోగ్య శిబిరాల జిల్లా ఇన్ చార్జి రాచకొండ శ్రీనివాస్ సహకారంతో 30 మందివిధ్యార్థులకు పరిక్ష ప్యాడ్స్,పెన్నులు స్కెల్సు పంపిణీ చేశారు ఈ కార్యక్రమములో అమ్మకు వందనం జిల్లా ఇన్ చార్జి కందిబండ శ్రీనువాస్ జిల్లా చైర్మన్ కొత్తలక్షణ్ జోన్ చైర్మెన్ గెల్లి లక్షి ్మనర్సింహ్మా రావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగా శ్రీనివాసరావు కోశాధికారి నకరకంటి వంశి మాజీ అధ్యక్షుడువుటుకురి నటరాజు జూలూరి అశోక్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు పాలువాయి గోపాలక్రుష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరుశరాం ఉపాధ్యాయులు సత్యనారాయణ టి నవ్వ జి కవిత డి శ్రీనివాస్ కెగురువయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

మునగాల మార్చి 19 ప్రభాతవార్త

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఎంఈఓ పిడతల.వెంకటేశ్వర్లు అన్నారు.తాడువాయి తండలో ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరగాలంటే విద్యా బోధనలో మార్పు రావాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. హాజరు పట్టీలను పరిశీలించారు .విద్యార్థులు చదువుతున్న తీరును ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. వారు రాస్తున్న నోటు పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నెమ్మాది.ఉపేందర్ అమరగాని. సరిత పాల్గొన్నారు

## బీసీ,ఎస్సీ వర్గీకరణతో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం చిరస్థాయిగా నిలిచిపోతుంది

అనంతగిరి మార్చి 19 ప్రభాత వార్త:

బీసీ,ఎస్సీ వర్గీకరణలకు కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తోపాటు మంత్రి మండలి,ఎమ్మెల్యేలకు విద్యావేత్త మాజీ ఎంపీటీసీ మాగి యాకోబు ఓ ప్రకటన ద్వారా ధన్యవాదాలు తెలిపారు.వర్గీకరణ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి పేరు చిరస్థాయిగా నిలుస్తుందన్నారు.వర్గీకరణతో అందరికీ న్యాయం జరుగుతుందని,బీసీ, ఎస్సీలు అందరం కలిసుందామని పిలుపునిచ్చారు. ఎస్సీ బీసీ వర్గీకరణ కోసం ఎన్నో ఏళ్ల పోరాటం కాంగ్రెస్ ప్రభుత్వంతో నెరవేరడం అభినందనీయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు.వర్గీకరణ పోరాటంలో అమరులైన వారి ఆత్మకు ఇక శాంతి చేకూరుతుందని అన్నారు.వర్గీకరణ పోరాటంలో అమరులైన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు.రాజకీయాలకతీతంగా అసెంబ్లీలో వర్గీకరణల బిల్లులను ఆమోదించిన ప్రతి ఒక్కరికి బీసీ,ఎస్సీ కులాలు రుణపడి ఉంటాయని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.

## ఘనంగా మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి

చిలుకూరు మార్చి 19 ప్రభాతవార్త

బేతవోలు గ్రామంలో బుధవారం సిపిఎం నాయకురాలు మల్లు స్వరాజ్యం 3 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు స్వరాజ్యం సిపిఎం పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని పార్టీ మండల కార్యదర్శి నాగటి రాములు అన్నారు ఈ కార్యక్రమంలో పిల్లి వీర మల్లయ్య తురక నాగేశ్వరావు నాగటి నాగయ్య కిరణ్ ఎక్కడి లింగయ్య ముత్తయ్య సైదులు గట్టు లింగయ్య పాల్గొన్నారు.

## 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నేరేడుచర్ల, మార్చి 19 :



అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బుధవారం తెల్లవారు జామున పట్టుకున్నట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవిందర్ తెలిపారు, ఎస్ ఐ వివరాల ప్రకారం మండలంలోని బక్కయ్యగూడెం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 32 టిక్కీల పీడీఎస్ బియ్యంను అశోకా లీలాండ్ వాహనంలో దాచేపల్లికి తరలిస్తున్నారనే సమాచారం అందడంతో దాడి చేయగా 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడి నట్లు తెలిపారు. పట్టుబడిన వాహనంను సీజ్ చేసి బియ్యంను స్వాదీనం చేసుకోని అక్రమ రవాణకు కారణమైన పిండిప్రోలు పర్వతాలు, పాలకీర్తి రమణను అదుపులోకి తీసుకున్నట్లు మరో ఇరువురు పరారీలో ఉన్నారని మొత్తం నలుగురిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# దళితులంతా రాజ్యాధికారం దిశగా పయనించాలి

## -విశ్రాంత అచార్యులు రాజారావు

మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ స్ఫూర్తితో అణగారిన దళితలందరూ ఐక్యంగా ఉద్యమించి రాజ్యాధికారం దిశగాపయనించాలని అంబేద్కర్ వాది, విశ్వాస అచార్య డాక్టర్ ఏకుల రాజారావు అన్నారు. బుధవారంపట్టణంలోని లక్ష్మిఫంక్షన్‌హాల్‌లో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి అధ్వర్యంలో నిర్వహించినమాలల అత్మగౌరవ సభలో అయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం దళితులలో అణగారిన ఉపకులాలకుసామాజిక న్యాయం జరిగేందుకు వారి వెనుకబాటుతనాన్ని గుర్తించి విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లోసముచితమైన రిజర్వేషన్ అవకాశాలు కల్పించాల్సి ఉన్నప్పటికి 2011 జనాభా లెక్కల ప్రకారం మాల, మాదిగలను విడగొట్టే కుట్ర జరుగుతుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు 15శాతం నుండి 25 శాతం పెంచాలని అప్పుడే అయా వర్గాలకు అయా రంగాల్లో న్యాయం జరుగుతుందన్నారు.దానిని విస్మరించి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టడం శోచనీయమని, అందుకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు.వర్గీకరణ వద్దు రాజ్యాంగమే



ముద్దు అనే విధానంపై పలువురు వక్తలు ప్రసంగించారు. అనంతరం మాల మహానాడు జిల్లా కార్యవర్గాన్నిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన బొప్పని నగేష్‌ను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ముండ్లగిరి కాంతయ్య, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు గుండాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, సీనియర్ నాయకులు కోడిరెక్క శౌరి, సంఘం విద్యార్థి సంఘం నాయకులు తాళ్లపల్లి సురేష్ తాళ్లపల్లి నాగయ్య, జోజి,కోడిరెక్క చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం సేవలు చిరస్మరణీయం

మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం సేవలు చిరస్మరణీయమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలోమల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సభ నిర్వహించారు. అనంతరం అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సిపిఎం సీనియర్ నాయకులు నూకల జగదీష్‌చంద్ర అధ్యక్షతన జరిగిన సభలో అయన మాట్లాడుతూ నాడు దోరలు, భూస్వావులకువ్యతిరేకంగా పేద ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు చేశారన్నారు. అయుధాన్ని చేతపట్టి పీడిత ప్రజల కోసం ఉద్యమాలు నడిపి ప్రజల్లో చైత్యం తీసుకొచ్చిందని కొనియాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజా ఉద్యమాలకుపునాది వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు రవినాయక్, వన్‌టౌన్, టూటౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి,పాండు,జిల్లా కమిటి సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, శశిధర్‌రెడ్డి, రెమిడాల పరుశురాములు, పోలేబోయిన వరలక్ష్మి, గాదే పద్మ, అయూబ్,స్వరాజ్యం, మల్లు వంశీరెడ్డి, నాయకులు సత్యనారాయణరావు, తిరుపతి రాంమూర్తి, గోవర్థనా, లక్ష్మినారాయణ, కోటిరెడ్డి, అరుణ,బీబమ్మ, కోడిరెక్క మల్లయ్య, కౌసల్య, కరీం, వెంకన్న, ఉన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత పౌరులుగా ఎదగాలి

మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశాన్ని ప్రధానోపాధ్యాయురాలు పెద్దిరెడ్డి శిరీష అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత పౌరులుగా ఎదగాలని, సమాజంలోతోటి వ్యక్తులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈసందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు నారబత్తుల జనార్ధనాచారి జ్ఞాపకార్థంవారి కుమారులు నారా బత్తుల ఉదయ్ పరీక్ష సామాగ్రిని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చిట్టిబాబునాయక్ చేతులమీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, జల్‌రామ్, చంద్రకళ, సిఅర్‌పి గోవర్థన్,రవి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లోఇచ్చిన హామీ మేరకు బిసి కులగణను చేపట్టడంతో పాటు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అమోదం తెలపడంపట్ల బుధవారం మిర్యాలగూడ మండలం గూడూరులో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టెబోయిన రామలింగయ్యయాదవ్ అధ్వర్యంలో కుల,మత రాజకీయాలకతీతంగా కీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూబిసి కులగణ నివేదికను సవరించి 42శాతం రిజర్వేషన్లు పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఉభయ సభల్లో అమోదంతెలపడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) నాయకత్వంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బొంగరాలవెంకయ్య, నూకపంగ మధు, సైదులు, బ్రహ్మం, రాంబాబు, శ్రీధర్, గోపి, ముసలయ్య, రమేష్‌నాయక్, లక్ష్మయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. బిసి జేఏసి నాయకులు కోల సైదులుముదిరాజ్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా అమోదం తెలిపినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిసిల రిజర్వేషన్ పార్లమెంట్ ఉభయ సభల్లో కూడా ఏకగ్రీవంగా అమోదం తేలపాలన్నారు.సఅయన వెంట బిసి జేఏసి నాయకులు పెద్ది శ్రీను, జయరాజు, సత్యనారాయణ, లింగంపల్లి చిరంజీవి,మహేష్‌గౌడ్, సైదులు, ఈశ్వరాచారి,చిమట ఎర్రయ్యయాదవ్, రామకృష్ణ, పోగుల సైదులున్నారు.

# వాసవి మాత పారాయణం

మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త



మిర్యాలగూడ వాసవి, వనిత, కుసుమాంబ క్లబ్‌ల అధ్వర్యంలో బుధవారం వాసవిమాత పారాయణం నిర్వహించారు.వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సిల్వర్ స్టార్‌కే సిఎఫ్ రాయపూడి భవాని పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలోడిస్టిక్ ఇంచార్జి కందిబండ వాసంతి, మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మి, వనితక్లబ్ ప్రెసిడెంట్ పుష్పావతి, సెక్రటరీ జయని పద్మావతి,ట్రెజరర్ అనూష, తిరునగర్ పద్మావతి, బోనగిరి లావణ్య, గౌరు లత, శ్రీలేఖ, రమ్య, సునీత, విమల, ధనలక్ష్మి, ఇందిర తదితరులుపాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# విద్యార్థుల కు పరీక్ష ప్యాడ్‌ల అందచేత

మాడుగులపల్లి, మార్చి 19ప్రభాతవార్త



మండలంలోని పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో చదివిన పూర్వ విద్యార్థులు,కందిమల్ల సందీప్ రెడ్డి, లింగాల సతీష్, కరుణాకర్, నంద్యాల అంబేద్కర్ ద్బి మిత్రులు. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాయనున్న, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా పరీక్షా ప్యాడ్ లను, పెన్నులు, పెన్సిళ్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాదించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మా రెడ్డి అన్నారు. కార్యక్రమం లో పి డీ కస్తూరి రవీందర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మొదలగు వారున్నారు.

# ముగిసిన ఇంటర్ ప్రథమ పరీక్షలు

త్రిపురారం. ప్రభాతవార్త:

ఇంటర్ వార్షిక పరీక్షల్లో భాగంగా బుధవారం ప్రథమ సంవత్సరం పరీక్షలు ముగిసినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మంచి కంటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5న ప్రారంభమైన పరీక్షల నిర్వహణ పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం కెమిస్ట్రీ పరీక్షలకు 316 మంది విద్యార్థులకు గాను 306 మంది హాజరైనట్లు ఆయన తెలిపారు.

# మంచి ఫలితాలు సాధించిన వారికి ప్రోత్సాహకాలు

. త్రిపురారం. ప్రభాతవార్త:

పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలు పొందిన వారికి నగదు ప్రోత్సాహాలు అందజేస్తామని పాఠశాల పూర్వ విద్యార్థి సాయికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని చె న్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పరీక్షల కిట్ ( సామాగ్రి ) అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైది రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా మానసిక ప్రశాంతతతో ఒత్తిడి లేకుండా మంచిగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు పొందాలని సూచించారు. నిత్య పరీక్షా కేంద్రానికి చేరుకొని పరీక్షా విధానములో ప్రస్తుతం వచ్చిన మార్పులు గమనించి ఓఎంఆర్ సీట్, క్యూ ఆర్ కోడ్ తో ఇచ్చే ఆన్సర్ షీట్ బుక్లెట్ గమనిక శ్రద్ధగా చదివి ఇలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, నరసింహస్వామి, లక్షి ్మ, మాలోతు దశరథ నాయక్, శ్రీనివాస్, విజయలక్షి ్మ, ఝాన్సీ, నరేందర్, లలిత తదితరులున్నారు.

# స్కూల్ పిల్ల ల సంఖ్యను పెంచాలి

త్రిపురారం. ప్రభాతవార్త:



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్ వా డి కేంద్రాలలో సమయపాలన పాటించి, లబ్ధిదారులకు నాణ్య మైన, మెరుగైన, సుచి, శుభ్రతతో కూడిన బలవర్ధకమైన పౌష్టికాహారం అందించడంతోపాటు ప్రీ స్కూల్ పిల్లల హాజరు పెంచాలని దామరచర్ల సిడిపిఓ చంద్రకళ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని త్రిపురారం కాలనీఅంగన్ వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రీ స్కూల్ పిల్లల ప్రగతిని, కార్యక్రమాలను, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతినెల పిల్లలందరి బరువులు తీసుకుని అంతర్జాలంలో నమోదు చేయాలని 6 వ నెలనుండి 3 సంవత్సరాల పిల్లలకు బాలామృతం తప్పనిసరిగా తినిపించేలా తల్లులకు సూచించాలన్నారు. అంగన్వాడీ టీచర్ నే తి శైలజ, సహాయకులున్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన



<u>నేరేడుచర్ల మర్చి,19 ప్రభాతవార్త</u>

రాష్ట్ర ప్రభుత్వం అరు గ్యారంటీల హామీల లో భాగంగా నేరేడుచర్ల మండలం దిర్శించర్ల ను పైలట్ గ్రామంగా ఎంపిక చేసి మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలకు బుధవారం ఎండిఓ సోమ సుందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డిలు శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ దిర్శించర్ల గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లడానికిమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లులు అందించాలని 368 గృహాలను మంజూరు చేశారని, ప్రతి ఒక్క పేద లబ్దిదారునికి ఇల్లు మంజూరు చేసి ఇండ్లు కట్టుకునేలాగా లబ్ధిదారుడికి బీ.సీ.లకు ఐదు లక్షల రూపాయలు, ఎ.స్సీ, ఎస్టీ.లకు, ఆరు లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు , నేడు25 ఇందిరమ్మ గృహాల నిర్మాణం కొరకు ముగ్గు పోయడం జరిగిందనివెంటనే ఇందిరమ్మ గృహాలు నిర్మాణం పనులుశరవేగంగాకొనసాగించాలని కోరారు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోదాల వెంకట సైదులు, మాజీ జెడ్ పి టి సి రాపోలు నరసయ్య, కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ నరసింహారావు, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి , మార్కెట్ డైరెక్టర్ పడిగపాటి సైదిరెడ్డి, ఐ ఎన్ టి సి మండల అధ్యక్షుడు నన్నెపంగా శీను, కుర్రి శ్రీను, బుర్రి నరసింహ, జయమ్మ, పెద్ద లచ్చయ్య, సైదులు, ఎంపీవో నాయక్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## 23న భగత్ సింగ్ వర్ధంతి సభ వాల్ పోస్టర్ విడుదల



<u>నేరేడుచర్ల మార్చి 19 ప్రభాతవార్త</u>

నేరేడుచర్లలో ఈనెల 23న సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించే భగత్ సింగ్ 94వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని బుధవారం వాల్ పోస్టర్ ను విడుదల చేశారు, ఈకార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైఫ్ హుజూర్ నగర్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య, సూర్యాపేట జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, టి యు సి ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, అంబటి బిక్షం, సందే సత్తెమ్మ, పిడిఎస్ యునాయకులు అరుణ్, నాగుల్, మాస్ లైన్ నాయకులు షేక్ రజాక్ సందే సత్తెమ్మ మరియమ్మ ఫాతిమా విన్నపరెడ్డి కమలమ్మ రంగయ్య వెంకటేశ్వర్లు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

<u>నేరేడుచర్ల మార్చి 19 ప్రభాతవార్త</u>

శాసనసభ, శాసనమండలి లో ఎస్.సి వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల హర్ష వ్యక్తం చేస్తూ ఎం ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో బుధవారం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఇంజమూరి మల్లయ్య మాట్లాడుతూ ఈ సుదీర్ఘమైన పోరాటానికి మద్దతు ఇచ్చి అండదండగా నిలిచిన అన్ని రాజకీయ పక్షాలకు అన్ని వర్గాల ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు పత్రిక ప్రతినిధులకు అన్ని వాణిజ్య వ్యాపార విద్యాసంస్థల అధిపతులకు మద్దతుగా తెలిపిన సిపిఐ పార్టీ జిల్లా కమిటీ నాయకులు ధనుంజయ నాయుడు టిడిపి మండలాధ్యక్షులు వింజమూరు వెంకటయ్య మాజీ జడ్ పి టిసి మొట్టమొదటి ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు రాపోలు నరసయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ పట్టణ అధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య, కల్లూరు మాజీ సర్పంచ్ నాగరాజు మండల అధ్యక్షులు ఎడవల్లి అరుణ్ ఎమ్ ఎస్ పి జిల్లా కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య పట్టణ ఉపాధ్యక్షులు ఇంజమూరి వెంకన్న పట్టణ ప్రధాన కార్యదర్శి ఇంజామూరి శ్రీకాంత్ మాదిగ డప్పు కళామండలి మండల అధ్యక్షుడు దోరేపల్లి వెంకటేశ్వర్లు ఎం ఆర్ పి ఎస్ నాయకులు ఇంజమూరి రామ నర్సయ్య వింజమూరు ఎల్లయ్య లింగమూరి శేఖర్ వింజమూరి రాజేష్ మిడతపెల్లి శ్రీను పాల్వాయి ఉదయ పల్లె సల్మాన్ రాజు వడ్లమూడి ఉపేందర్ నందిపాటి పరమయ గజగంటి ప్రకాష్ ఇంజమూరి సాయి పెద్దపంగా అజయ్ దోరేపల్లి వెంకన్న బరిగల సైదులు తదితరులు పాల్గొన్నారు

## కృష్ణ మాదిగ పోరాట ఫలితమే రాష్ట్రంలో వర్గీకరణ



<u>హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 19 ప్రభాతవార్త</u>

ఎమా ర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా చేస్తున్న రాజీలేని ఉద్యమాల పోరాటాల ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన ఎస్సీ వర్గీకరణ అమలు బిల్లు అని ఎమా ర్పీఎస్ పట్టణ అధ్యక్షుడు చింతిర్యాల నాగయ్య అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరాచౌక్ (అడ్డరోడ్) నుంచి మాదిగ డప్పుల దండోరాతో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి అనంతరం మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి వర్గీకరణ బిల్లును హర్షిస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో ఏర్పాటు చేసిన షమీర్ అక్తర్ కమిటి నివేదిక అనంతరం ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలపడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు. ఎన్నో సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమాలకు నేడు నిజమైన న్యాయం లభించినట్లయిందని అన్నారు. వర్గీకరణ కోసంమంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడిచి అమరులైన అందరికీ జోహార్లు అర్పిస్తూ ఇప్పటికీ ఉద్యమంలో నడుస్తూ పోరాటాలతో ముందుకు సాగుతున్న ప్రతి ఒక రికీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమా ర్పీఎస్ నాయకులు బచ్చలకూరి ప్రసాద్, మంద వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు, మీసాల శరత్, రెడపంగు వెంకటేశ్వర్లు, మంద నాగరాజు, సోమపంగు రవీం ద్ర, మేళ్లచెరువు సురేష్, పల్లె క్రాంతి, ఒగ్గు విశాఖ, గుండెపంగు బాబు, తిరుపతి, రాజేష్, అశోక్, గోపి, జీవన్, శ్రీను, వెంకటేశ్వర్లు, వంశీ, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం



<u>హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 19 ప్రభాతవార్త</u>

నిజాం పాలనలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు దివంగత మల్లు స్వరాజ్యం అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అనా న్నరు. బుధవారం స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ 11 సంవత్సరాల వయసులోనే తెలంగాణలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కో సం ఉన్నత కుటుంబంలో పుట్టి పేదల కోసం పోరాటబాట పట్టిన ఆదర్శ మహిళ నాయకురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. ఆమె ఆశయ సాధనకు కృషి చేయా లని ప్రతి ఒక రినీ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, నాయకులు దుగ్గి బ్రహ్మం, పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, తంగెళ్ల వెంకటచంద్ర, తుమ్మకొమ్మ యోనా, తురక వీరయ్య, చిన్నం వీరమల్లు, రేపాకుల మురళి, శీలం వెంకన్న, ఎలక సోమయ్యగౌడ్, నక్కనబోయిన సాంబయ్య, ముసిని శంభ య్య, పంగ వెంకటి, దుగ్గి వేణు, చింతకాయల మల్లయ్య, ఇంటి తిరుపయ్య, ఉప్పతల గోవిందు, దుగ్గి నవీన్, బత్తిని అక్కమ్మ, గుండు పాపమ్మ, తురక మట్టమ్మ, బుద్దె ప్రి యాంక, దుగ్గి రేణుక, శీలం సావిత్రి, ఝాన్సీ, గోనెల వెంకటమ్మ, చింతకాయల గురవమ్మ, పంగ లక్ష్మి, చింతకాయల లక్ష్మినర్సమ్మ, శీలం సీతమ్మ పాల్గొన్నారు.

## బీహార్‌వాసుల బార్బర్ సెలూన్ మూసివేయాలి

<u>హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 19 ప్రభాతవార్త</u>

హుజూర్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన బీహార్‌వాసుల బార్బర్‌హౌస్, సెలూన్ షాప్‌ను తొలగించి స్థానిక నాయి బ్రాహ్మణులకు న్యాయం చేయాలని పలువురు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గత కొన్ని నెలలుగా హుజూర్‌నగర్ పట్టణంలో యూనియన్ నిబంధనలకు విరుద్దంగా బీహార్ ప్రాంతానికి చెందినవారితో కొంత మంది హెయిర్ సెలూన్ బార బ్ర్ షాప్ ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో బార్బర్‌షాప్ వద్ద ఆందోళన చేసేందుకు వెళితే స్థానిక ఎస్ఐ బెదిరిస్తూ కేసులు నమోదు చేస్తానని అంటున్నారని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. నాయి బ్రాహ్మణ సేవాసంఘం పట్టణ అధ్యక్షులు దూదిపాల సురేష్, కార్యదర్శి కొంగరి హనుమంతరావు, అభి, సైదులు, ఉపేందర్, శ్రీను, కృష్ణ, భాస్కర్, నవీన్, సంతోష్, మహేందర్, సుంకరి ఉపేందర్, రాము,




## నిరుపేదలకు పండ్లు, బియ్యం పంపిణీ

<u>హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 19 ప్రభాతవార్త</u>



ప్రపంచ ప్రఖ్యాతి చెందిన వరల్డ్ ప్రాణిక్ హీలింగ్ సెంటర్ ఫౌండర్ గ్రాండ్ మాస్టర్ చోవాకోక్‌సూయి మహా సమాధి దినోత్సవం సందర్భంగా బుధవారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ప్రాణిక్ హీలింగ్ సెంటర్ నిర్వాహకులు పేదలకు పండ్లు, బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్‌కు చెందిన యరగాని రామకృష్ణ, పాలూరి అంజయ్య, బెల్లంకొండ శ్రీనివాస్, పానుగంటి రాజేష్, పెండేల కనకారావు, బొల్లం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## నేడు కెటిఆర్ పర్యటన విజయవంతం చేయాలి



<u>హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 19 ప్రభాతవార్త</u>

నేడు గురువారం సూర్యాపేట పట్టణంలో జరిగే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పర్యటనను జయప్రదం చేయాలని మఠంపల్లి మాజీ జడ్పీటిసి జగన్‌నాయక్, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ నగేష్ రాథోడ్‌లు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ అనుబంధ గిరిజన నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త వంటెద్దు నర్సింహారెడ్డి పర్యవేక్షణలో జరిగే బిఆర్ఎస్ పార్టీ సభకు పార్టీ అనుబంధ గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను అమలు చేసేదాకా బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఉద్యమంలో భాగంగా కెటిఆర్ పర్యటనను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు, ఉపసర్పంచ్ బాబు, బాణోతు చిరంజీవి, అజ్మీరా కృష్ణ, అజ్మీరా గొబ్రియా, భూక్య సైదా, అజ్మీరా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

<u>హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 19 ప్రభాతవార్త</u>



రవాణాశాఖ పరిధిలో వివిధ వాహనాలు నడుపుతూ డ్రైవర్లుగా ప ని చే స్తు న్న కార్మికులందరికీ సామాజిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంతోపాటు కార్మికులకు వ్య తిరేకంగా ఉన్న భారత న్యాయసంహిత చట్టాలను రద్దు చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎం.రాంబాబు, సి ఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీనులు కోరారు. బుధవారం పట్టణంలోని ఆటో డ్రైవర్ల నాయకులతో, కార్యకర్తలతో వారు కలిసి మాట్లాడుతూ మార్చి 24నజరిగే ఛలో పార్లమెంట్ కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ రవాణా కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఊకదంపుడు ఉపన్యాసాలతో ఎన్నో హామీలిచ్చి వాటిని నెరవేర్చడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. నిత్యావసరవస్తువులతోపాటు ప్రజల రవాణాలో కీలకపాత్ర పోషించే డ్రైవర్లకు ప్రమాద భద్రత, బీమా సౌకర్యాలు ప్రత్యేకంగా ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంజ నాగరాజు, భిక్షం, ఆ శీరా ్వదం, చందు, వెంకటేష్‌నాయక్, జానీ, నక్క వెంకటేశ్వర్లు, సైదా, జాన్‌పాషా, బాలు, శ్రీను తదితరులు పాల్గొనా న్నరు.

## బీసీ కులగనన ఏర్పాటు మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



తుర్కపల్లి, మార్చ్ 19 ప్రభాతవార్త

క్రామారెడ్డి డిక్లరేషన్ బీసీ కుల గణన ఏర్పాటు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని తుర్కపల్లి మండల బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డాక 15 నెలల్లోనే 42!! బిసి కులగనన, ఎస్సీ వర్గీకరణ చేసి అసెంబ్లీలో రెండిటికి ఆమోదం తెలిపినందుకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాహుల్ గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు .10 సంవత్సరాలుగా అధికారంలో ఉండి కెసిఆర్ ప్రభుత్వం బీసీలను పట్టించుకున్న పాపానికి పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఎప్పుడు పేదవారికి అండగా ఉంటుందని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే అది కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, నాయకులు పట్టు నాయక్, ఎలగల వెంకటేష్, గడ్డమీది నిఖిల్ గౌడ్ , రామగొని ప్రవీణ్ కుమార్, సుధాకర్ నాయక్, దేవరుప్పల మల్లేష్ ,ఇంద్ర బాలకృష్ణ, కిషన్, బేతాళ సాయి, తదితరులు పాల్గొన్నారు

## . సైబర్ నేరాలు, డ్రగ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి

రాజపేట, మార్చి 19 ప్రభాతవార్త




సైబర్ నేరాలు డ్రగ్స్ పట్ల ప్రతి విద్యార్థి జాగ్రత్త వహించాలని రాజపేట ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. బుధవారం రాజపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కు సైబర్ నేరాలు, డ్రగ్స్, చైన్ స్నాచింగ్, అపరిచితులతో జాగ్రత్తలు వహించడం నేరాలు ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రకాష్, కానిస్టేబుల్ లక్ష్మీ మ్నారాయణ పాల్గొన్నారు

## ఘనంగా శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి





## బ్రహ్మోత్సవములు ప్రారంభం

మేళ్లచెరువు మార్చి 19 ప్రభాతవార్త

స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శ్రీవిశ్వక్సేన ఆరాధనతో 27వ ఏకోత్తర సహస్ర కలశాభిషేక ప్రయుక్త కళ్యాణ బ్రహ్మోత్స వములు అత్యంత ఘనంగా ఆరంభమయ్యాయి. గోపూజ, నవకలశ స్నపనము, శ్రీవిశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనము, రక్షాబంధనం, మృత్స్యంగ్రహణం, అంకురారోపణము, ధ్వజాదివాసము, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర చ్చనలు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, మంగళ హారతులు, నిత్యపూర్ణాహుతి, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి,మునగాల రామమోహన్‌రావు అరుణ ,నందనముడి శ్రీనివాసరావు అనురాధ,డాక ్టర్ నాగే శ్వరరావు,ముడుంబై వెంకట కృష్ణమాచార్యులు,రంగనాధాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషుతోపాటు శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామివారి శిష్యబృందం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ రిజర్వేషన్ ఏకగ్రీవ తీర్మానం పట్ల సంబరాలు



రాజపేట, మార్చి 19 ప్రభాతవార్త

అసెంబ్లీలో బీసీ,ఎస్సీ రిజర్వేషన్ల ఏకగ్రీవ తీర్మానం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ బుధవారం రాజపేట జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, మంత్రులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ల ల ఫ్లెక్సీ ఫోటోలకు పాలతో అభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. నినాదాలు చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. రాజపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐదేని నవీన్ కుమార్, రేగు సిద్ధులు, చిమ్మి సత్యనారాయణ, కాల్వపల్లి పాండు, బత్తిని సుధాకర్ గౌడ్,పుల్లంగారి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నమిలలో బడిబాట

రాజాపేట, మార్చి 19 ప్రభాతవార్త



రాజపేట మండలం నమిల గ్రామంలో ఎంఈఓ చందా రమేష్ పర్యవేక్షణలో బుధవారం బడి బాట కార్యక్రమం జంగాల కాలనీ లో ఇంటింటి అక్షర సర్వే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ నిర్వహించారు. తల్లి దండ్రులని గ్రామస్థులను కలసి ప్రభుత్వ పాఠశాలల్లో ఆటవస్తువులు, ఉచిత మధ్యాహ్నభోజనం, పుస్తకాలు, 2జతలు యూనిఫామ్ ఇతర సదుపాయాలను ప్రభుత్వం అందిస్తున్న విషయం వివరించారు. .చదువంటే కొనుట కాదని భవిష్యత్ నిర్మాణానికి బంగారు బాటలు వేసేది ప్రభుత్వ బడులే నని అన్నారు.కులమత భేదాలు, డొనేషన్లు ఫీజులు,లేకుండా జ్ఞానాన్ని ప్రసాధించేదే సర్కారు బడి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్, అంగన్వాడీ టీచర్ గిరెడ్డి పద్మ, ఉపాధ్యాయులు మమత, భార్గవి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో టిఆర్ఎస్ నాయకులు అరెస్ట్

రాజాపేట, మార్చి 18 19 ప్రభాతవా ర్త



అసెంబ్లీ కొనసాగుతున్న సందర్భంగా ముందస్తుగా బుధవారం రాజపేట మండలంలోని పలువురు టిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. నరసాపురం తాజా మాజీ సర్పంచ్ నాగిరెడ్డి గోపాల్ రెడ్డి, కొత్తజాల మాజీ సర్పంచ్ ఠాగూర్ ధర్మేందర్ సింగ్, కొండేర్ చెరువు మాజీ సర్పంచ్ విజయ కనకయ్య లను అరెస్టు చేశారు.

## అసిస్టెంట్ కుక్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

మోటకొండూర్ మార్చి19 ప్రభాత వార్త

మండల పరిధిలోని చందేపల్లి గ్రామంలో గల అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో అసిస్టెంట్ కుక్ ఖాళీని అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె సత్యనారాయణ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ అసిస్టెంట్ కుక్ పోస్ట్ కు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు లోపు వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు ఈనెల 20 నుండి 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు తగిన ధ్రువీకరణ పత్రాలను జతపరచి చందేపల్లి గ్రామంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో అందజేయాలని కోరారు.

## నేటితో ముగియనున్న ఇంటర్ పరీక్షలు

మోటకొండూర్ మార్చి19 ప్రభాత వార్త

ఇంటర్మీడియట్ ప్రథమ, సంవత్సరం పరీక్షలు ముగిసాయి నేటితో ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ముగుస్తున్నాయి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బా పూలే బిసి బాలికల కళాశాలలో ఈ ఆర్థిక సంవత్సరంలో 71 మంది ఇంటర్ ప్రథమ సంవత్సరం 72 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు పరీక్షలకు హాజరైనట్లు ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు




## పాముకుంటలో బెల్ట్ షాపు పై కేసు నమోదు

రాజాపేట, మార్చి 19 ప్రభాతవార్త

రాజపేట మండలం పాముకుంట గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆలేరు ఎక్సయిజ్ శాఖ సీఐ దీపిక తెలిపారు.

## బీర్ల ఐలయ్య పేరు వాడితే ఊరుకోము

రాజపేట, మార్చి 19 ప్రభాతవార్త

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ భూమి తగాదా విషయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కల్పించుకున్నారని వగల కళ్యాణి శివకుమార్ ప్రచారం చేయడం మానుకోవాలని మరోసారి పునరావృతం అయితే కోర్టు కేడిస్తానని గొల్లన ఐలయ్య, దూది వెంకటపురం కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. బుధవారం వారు రాజపేటలో విలేకరులతో మాట్లాడారు. దౌర్జన్యం చేస్తున్న వగల కళ్యాణి శివకుమార్ తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఎలాంటి సంబంధం లేని కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తమ వైపు పూర్తి న్యాయం ఉందని వారు వివరించారు.

## పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన ప్రజాసేవ సమితి



రాజాపేట, మార్చి 19 ప్రభాతవార్త

రాజాపేట మండలం చల్లురు ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుల అధ్యక్షతన బుధవారం 10 వ, తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకి వీడ్కోలు నిర్వహించిన సందర్భంగా ప్రజా సేవ సమితి సభ్యులు విద్యార్థులకు అల్ దా బెస్ట్ చెప్పుతూ వారికి వార్షిక పరీక్షలకు అవసరం అయ్యే పరీక్షా సామాగ్రినీ అందజేశారు. ఈ కార్యక్రమం లో సేవా సమితి సభ్యులు మాట్లాడుతు విద్యార్థులు 100!! ఉత్తీర్ణత సాధించి,10/10 జీపీఏ సాధించాలని భవిష్యత్తు లో వారు మంచి ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొందాలని సూచించారు. ఉపాధ్యాయులు, ప్రజా సేవ సమితి సభ్యులు, యూత్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అశోక్ గౌడ్ కు సన్మానం

రాజాపేట మార్చి 19 ప్రభాతవార్త



రాజాపేట మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ను బుధవారం పలువురు సత్కరించి అభినందించారు. దూది వెంకటపురం గ్రామానికి చెందిన బిజెపి నాయకులు సామాజికవేత్త దైతల శివకుమార్ గౌడ్, గొడిసెల కంఠం గౌడ్ లు పాల్గొన్నారు.

## అధిక రుసుము వసూలు చేస్తే చేస్తే చర్యలు

రాజాపేట, మార్చి 19 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా ఈ జిల్లా మేనేజర్ యన్.సాయి కుమార్ బుధవారం రాజపేట మండలంలోని పలు మీసేవ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నూతనంగా చేపట్టిన పథకాల గురించి మీసేవ కేంద్రాల నిర్వహకులకు తగు సూచనలు , సలహాలు ఇచ్చారు. ప్రజలు నిర్ణీత రుసుము చెల్లించి మీ సేవని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పవని మీసేవ నిర్వాహకులను హెచ్చరించారు.

# నేరానికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం

**వేగంగా దర్యాప్తు చేస్తాం.ఇప్పటికే 9 మందిని అదుపులోకి తీసుకున్నాం**

**కోర్టులో కేసు వాదనలు త్వరగా జరిగి కఠిన శిక్షలు పడేలా కృషి చేస్తాం.**

**మల్టిజోన్ 2 ఐజి సత్యనారాయణ ఐపిఎస్.**



*.నూతనకల్.. మార్చి 19 ప్రభాతవార్త.*

.ఈనెల17వ తారీకున మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో జరిగిన హత్యకు సంబంధించి బుధవారం మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ ఐపీఎస్ జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తో కలిసి మృతుని గృహంలో బాధితులతో మాట్లాడి పరామర్శించారు. చక్రయ్య హత్యకు గురి కావడం చాలా బాధాకరమని,ఇలాంటి ఘటన జరగకుండా ఉండాల్సిందని అన్నారు. మృతుని భార్యా,పిల్లలు, మనువడ్లు,బంధువులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.నేరస్తులు ఎంతటి వారైనా వదిలిపెట్టమని ఈ హత్యకు ప్రత్యక్షంగాని, పరోక్షంగాని సంబంధం ఉన్న వారందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని జైలు శిక్షలు పడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చక్రయ్యను వారి సొంత బంధువులు అత్యంత పాశవీకంగా హత్య చేయడం జరిగిందని,దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఇవ్వగా మండల పోలీస్ స్టేషన్ లో 19 మంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.యాక్టివ్ గా పనిచేసిన ముగ్గురు అల్లుళ్ళు పథకం ప్రకారం హత్య చేయడం జరిగిందని దీనిని పోలీస్ శాఖ అత్యంత సీరియస్ గా తీసుకుంటుందని,రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర డిజిపి,రాష్ట్ర స్థాయి పోలీస్ అధికారులు చాలా సీరియస్ గా తీసుకోవడం జరిగిందన్నారు.ఈ సంఘటనకు సంబంధించి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఎవరైతే సంబంధం కలిగి ఉన్నారో వారందరిపై చట్టపరంగా కఠినాతి కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.చాలా త్వరితగతిన కేసును చేదిస్తామని తెలిపారు.ఇప్పటికే 9 మందిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నామని,జిల్లా ఎస్పి నరసింహ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఐదు స్పెషల్ టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,మిగతా వారందరినీ కూడా పట్టుకుంటామని,హత్యకు ఏ విధంగా పథకం తయారు చేశారనే విషయమై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తామన్నారు.ఈ హత్యకు దారి తీసిన కార్యకలాపాలకు సంబంధించన వివరాలు కూడా అధికారుల దృష్టికి వచ్చినవని, కనకటి వెంకన్న గ్రామములో భూముల అమ్మకాలు,కొనుగోలు విషయంలో కలిగించిన ఇబ్బందులను కూడా బాధితులు మా దృష్టికి తీసుకువచ్చారన్నారు.ప్రతిదీ కూడా దర్యాప్తు చేసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు.కనకటి వెంకన్న చేసిన ప్రతి అఘాయిత్యాన్ని వెలికి తీస్తామని అన్నారు.ఈ కేసులో పోలీసు అధికారులు అలసత్వం వహిస్తే అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు..అలాగే ఈ కేసు దర్యాప్తును వేగవంతంగా చేసి శిక్షలు పడేలా కోర్టులో త్వరితగతిన వాదనలు జరిగేలా కృషి చేస్తామని ఐజి అన్నారు. గ్రామస్తులు శాంతియుతంగా ఉండాలని,ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని కోరారు.వారివెంట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్, అదనపు ఎస్పి నాగేశ్వరరావు, సూర్యాపేట డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక సీఐ శ్రీను,నాగారం సిఐ రఘువీర్,ఎస్ఐ లు,సిబ్బంది ఉన్నారు.

# సిపిఎం ధర్నా

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందనిసిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం సిపిఎం పార్టీ సూర్యాపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ నుండి ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహించి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా మల్లు నాగార్జున రెడ్డిమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ఉచిత బస్సు మినహా మరే పథకం కూడా సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చి వేసిందని ప్రకటనలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారే తప్ప ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేయడం లేదని విమర్శించారు రైతులకు చేస్తానన్న రుణమాఫీ,రైతు భరోసా,బోనస్ నేటికీ సక్రమంగా అందరికీ అందలేదని అన్నారు. మహిళలకు మహాలక్ష్మి ్మ పథకం విషయంలో ప్రభుత్వానికి పట్టింపే లేదన్నారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో బోర్లు ఎండిపోయి మంచినీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పారిశుద్ధం పడకేసిందన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వారన్నారు. ఉపాధిహామీకి సంబంధం లేకుండా పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, సిపిఎం మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, నాయకులు మందడి రామ్ రెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, కామల్ల లింగయ్య, మేకన బోయిన సైదమ్మ,పిండిగా జానయ్య, గుండాల పుల్లయ్య, పాముల కృష్ణ, చిట్లంకి యాదగిరి, రాములు, మల్లయ్య, వెంకన్న, పద్మ పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

**ఉద్రిక్త పరిస్థితులను సృష్టిస్తే ఉపేక్షించేది లేదు**

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని దీనికి పౌరులు భాగస్వామ్యం కావాలని మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లాని సందర్శించిన సందర్భంగా జిల్లా ఎస్పి నరసింహ కలిసి పోలీసు అధికారులకు ముఖ్యమైన సూచనలు సలహాలు ఇచ్చారు. పోలీసు సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, సమస్యలు సృష్టించే వారిపై నిగా ఉంచాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో అనుక్షణం పర్యటిస్తూ ప్రజలతో మమేకమై శాంతియుత సమాజంలో పౌరల ప్రజల పాత్ర పై, అసాంఘిక చర్యల నిరోధం, సామాజిక అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నేటి సమాజంలో ఆధిపత్యం కోసం దాడులు చేసుకోవడం అత్యంత బాధాకరమైన విషయమని, ఇది చట్టరీత్యా నేరం అన్నారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో, కాలనీలలో ప్రశాంత వాతావరణన్ని నెలకొల్పడం కోసం పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా సమస్యలు సృష్టిస్తే సహించేది లేదని అన్నారు. పౌరులు ఎవరు కూడా చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు, సమస్యలు ఉంటే చట్టపరిధిలో పరిష్కరించుకోవాలని తెలిపినారు. పోలీసు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. సమస్యలు సృష్టించే వారిపై రౌడీషీటర్స్ పై ప్రత్యేకంగా ఉన్నదని తెలిపారు. పౌరులు అందరూ చట్టానికి లోబడి నడుచుకోవాలని ఐజి అన్నారు.



# నేడే తుంగతుర్తిలో జాతీయ గ్రామీణ ఉపాధి సామాజిక తనిఖీ

*.తుంగతుర్తి మార్చి 19 ప్రభాతవార్త*

నేడు తుంగతుర్తి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణ యందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శేషు కుమార్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి మండలం లో జాతీయ ఉపాధి హామీ పథకం ఏప్రిల్ 2023 నుండి మార్చి 2024 వరకు వరకు జరిగిన పనులపై 14వ విడత సామాజిక తనిఖీ బృందాలు తనిఖీలు నిర్వహించి తుది నివేదిక సమర్పిస్తున్నారని తెలిపారు కావున ఇట్టి సమావేశానికి కూలీలు ప్రజాప్రతినిధులు అధికారులు. మెట్లు. రైతులు సకాలంలో ప్రజా వేదిక కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు

## సూర్యాపేట వార్త



# ముఖ్యమంత్రిని కలిసిన ఏపూరి

*తిరుమలగిరి మార్చి 19 ప్రభాతవార్త.*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజాయుద్ధంగా ఏపూరి సోమన్న బుధవారం నాడు కలిసి ఎస్సీ వర్గీకరణ బీసీ కులగరణ బీసీలకు 42అమలు చేసినందుకు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని ఏ కార్యక్రమం చేపట్టిన పేదోడికి న్యాయం జరిగే విధంగా ఉంటుందన్నారు దీనికి నిదర్శనమే నేడు ఎస్సీ వర్గీకరణ మరియు బీసీ కులగన చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు రానున్న స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో అన్ని గ్రామ సర్పంచ్ జెడ్పిటిసి ఎంపిటిసి లను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండాలని ఆయన కోరారు

# ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి

*తిరుమలగిరి మార్చి 19 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల కేంద్రంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతిని తెలంగాణ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం తుంగతుర్తి నియోజకవర్గానికి ఎనలేని సేవలు అందించిందని అలాంటి మహనీయురాలు వర్ధంతి వేడుకలు చేయడం ఎంతో అదృష్టం అన్నారు ఆమె అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య చిత్తలూరి సోమయ్య మరియు పార్టీ సభ్యులు తిపిరాల సోమయ్య సామాజిక తెలంగాణ నాయకులు కొత్త గట్టు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా వసంతోత్సవం

*మోతె.. మార్చి 19 ప్రభాతవార్త...*

మండలంలోని ఉర్లుగొండ శ్రీలక్షీ ్మనరసింహస్వామిఆలయంలో బ్రహ్మోత్స వాలలో భాగంగా గాంధోళి(వసంతోత్స వం) కార్య క్రమం వైభవంగా నిర్వహించారు.స్వామి వారిని పల్లకి పై ఊరేగింపుగా తీసుకువచ్చి భక్తులు రంగులు చల్లుకుంటూ స్వామివారిని పల్లకిపై ఊరేగిస్తు కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి కల్యాణం అనంతరం అతి ముఖ్యమైనది గాంధోళి అని పేర్కొన్నారు. అనంతరం కర్కాయల గుడెం గ్రామానికి చెందిన గుండాల నరసయ్య , రాంపురం గ్రామానికి చెందిన డి. భీముడు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొండపల్లి వెంకట లక్షీ ్మ నరసింహ రెడ్డి, దేవస్థానం కమిటీ, భక్తులు, తదితరులు ,పాల్గొన్నారు.






# నాణ్యతతో కూడిన చేనేత వస్త్రాలను తయారు చేయాలి

*చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త*

చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా చేనేత సహకార సంఘం నిరంతరం పాటుపడుతుందని, నాణ్యతతో కూడిన చేనేత వస్త్రాలను తయారు చేయాలని చౌటుప్పల్ చేనేత సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ కందగట్ల భిక్షపతి అన్నారు. ఎన్‌హెచ్‌డిసి వర్క్‌షెడ్ ఆవరణలో చేనేత సహకార సంఘం 49వ వార్షిక, 63వ సాదారణ మహాసభలను పర్సన్ ఇంచార్జీ భిక్షపతి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24 ఆడిట్ బ్యాలెన్స్ షీట్‌ను సంఘం మేనేజర్ ఆర్.శ్రీరాములు చదివి వినిపించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. 2024-25 సం.రం సంఘం జమ ఖర్చులు, వ్యాపార లాభ నష్టాల నివేధికలను సైతం చదివి వినిపించారు. 2025-26 సం.రానికి గాను అంచనా బడ్జెట్‌ను ఆమోదించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎంపిపి చిక్కా నర్సింహ, మాజీ అధ్యక్షులు బడుగు మాణిక్యం, గుర్రం రవీందర్, గోశిక చక్రపాణిలు హాజరై ప్రసంగించారు. ప్రస్తుత మార్కెట్‌కు అనుగుణంగా చేనేత వస్త్రాలను తయారు చేసి మరింత ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు.



రాష్ట్ర బడ్జెట్‌లో చేనేత రంగానికి రూ.వెయ్యి కోట్లు మంజూరు చేయాలని కోరారు. చేనేత సహకార సంఘాలను మరింత బలోపేతం చేయడం కోసం వెంటనే ఎన్నికలను నిర్వహించాలన్నారు. ఈ మహాసభల్లో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహ, మార్కండేయ దేవస్థాన అధ్యక్షులు గోశిక నర్సింహ, సంఘం పాలకవర్గ సభ్యులు బడుగు అంజయ్య, గోశిక అంజయ్య, సిబ్బంది గోశిక ప్రభాకర్, గోశిక ధనుంజయ్య, వాసుదేవు, రాములు, చేనేత కార్మికులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గొలుసుకట్టు విధానంతో సాగునీరు అందించాలి

*చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలంలో సాగునీరు, తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, పిల్లాయిపల్లి కాలువ ద్వారా పిల్ల కాల్వలను చేసి గొలుసుకట్టు కుంటలు, చెరువులు పింపాలని కోరుతూ చిన్న నీటిపారుదల శాఖ ఈఈకి బుధవారం సిపిఎం రైతు సంఘం నాయకులు విన్నవించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత పాలకులు ఈ ప్రాంతానికి ప్రాణహిత చేవేళ్ల పథకం కింద శాశ్వతంగా సాగు, తాగునీటిని అందించేందుకు పనులు చేపట్టినా ప్రభుత్వ వైఫల్యంతో ముందుకు సాగలేదన్నారు. దీంతో ఈ ప్రాంతంలో తాగునీరు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రత్యామ్నయంగా పిల్లాయిపల్లి కాలువ ద్వారా మూసీ జలాలను గొలుసుకట్టు విధానంతో ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్లాయిపల్లి కాలువ ద్వారా పెద్దకొండూరు చెరువు నింపి చిన్నకొండూరు, మందోళ్లగూడెం, కుంట్లగూడెం, నేలపట్ల, జైకేసారం, ఎస్.లింగోటం, అంకిరెడ్డిగూడెం, పంతంగి, రెడ్డిబావి, ఆరెగూడెం, కాట్రేవు గ్రామాల్లోని కుంటలు, చెరువులను నింపి వేల ఎకరాలను సాగులోకి తీసుకువచ్చే అవకాశం ఉందని, ఈ ప్రాంతాల్లో కాలువ నిర్మాణం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, చీరిక అలివేలు, పొట్ట శ్రీనివాస్, ఆకుల ధర్మయ్య, దోనూరి నర్సిరెడ్డి, ఎండి.పాషా, నందీశ్వర్, శ్రీశైలం, పల్లె మధుకృష్ణ, జంగారెడ్డి, యాదయ్య తదితరులున్నారు.

## ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

*చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు బుధవారం ఆలయ ఆవరణలో నిర్వహించారు. గడిచిన 115 రోజులకు గాను భక్తుల నుంచి రూ.13,76,523ల ఆదాయం వచ్చినట్లు దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి ఎస్.మోహన్‌బాబు తెలిపారు. భువనగిరి డివిజన్ దేవాదాయ శాఖ పరిశీలకురాలు ఎం.వెంకటలక్ష్మీ సమక్షంలో నిర్వహించిన లెక్కింపులో ఆలయ కమిటీ ఛైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, ధర్మకర్తలు బుర్ర స్వామిగౌడ్, కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, అత్తపురం అంజిరెడ్డి, గుండ్ల అశోక్, చేకూరి మహేష్, పబ్బు కిరణ్‌గౌడ్, సంగెం యాదమ్మ, మల్లేశం, వెలువర్తి రవీందర్, అర్చకులు. వి.శివప్రసాద్ శర్మ, ఎ.సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలి

*భువనగిరి రూరల్ మార్చి 19 ప్రభాతవార్త :*



పట్టణ కేంద్రంలోని మాధవరెడ్డి ముస్లిం షాది ఖానా లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంగా ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,జిల్లా ఇంచార్జ్ దుబ్బాక చంద్రిక, రాష్ట్ర కార్యదర్శి జిల్లా సహాయ ఇంచార్జ్ కొత్త కురుమ యశ్వంత్ లు హాజరై మాట్లాడుతూ అఖిలభారత యువజన కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు ఈనెల 25వ తేదీన చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ప్రతిష్టాత్మకంగా మహిళలను ప్రోత్సహించాలనె ఉద్దేశంతోనే యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శక్తి సుపర్షి కార్యక్రమాన్ని విస్తృతంగా మహిళల్లోకి తీసుకెళ్లాలని, రాజకీయాలలో మహిళలను ప్రోత్సహించాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ముఖ్యంగా ఐదు లక్షల మంది యువకులకు ఆర్థిక స్వావలంబన కల్పించే బృహత్తర కార్యక్రమం రాజీవ్ యువ వికాసం పై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించే బాధ్యత యువజన కాంగ్రెస్ పై ఉందని క్రమశిక్షణ ఉల్లంఘించిన వారు ఎవరైనా సరే నిర్దాక్షి ణ్యంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భువనగిరి, ఆలేరు శాసనసభ్యుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎలిమినేటి సురేష్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, భువనగిరి ఆలేరు అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,మంగా కిరణ్, జిల్లా నాయకులు బత్తిని వరుణ్, ఏడుమేకల మహేష్, రేగు రమేష్,బల్ల యాదేశ్, మండల అధ్యక్షులు కలకుంట్ల కొండల్, మైసొల్ల ప్రవీణ్, కొలను నిఖిల్ రెడ్డి, గ్యార సందీప్, బండ మహేష్, బుగ్గ శ్రీను, చిత్తర్ల అనిల్, వల్లపు రమేష్, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుంట్లగూడెంలో పరీక్షా ప్యాడ్స్ పంపిణీ

*చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు బిఎస్ఎన్ ఫౌండేషన్ సహకారంతో సమకూర్చిన పరీక్షా ప్యాడ్స్‌ను సమాచార హక్కు రక్షణ చట్టం-2025 జిల్లా అధ్యక్షులు దబ్బుటి శేఖర్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి నిర్వహించనున్న వార్షిక పరీక్షలకు ఎలాంటి భయబ్రాంతులకు గురి కాకుండా కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.ఎలిజబెత్, ఉపాధ్యాయులు ఎం.అశోక్, కె.పురుషోత్తంరెడ్డి, పి.సుజన, ఇ.అరుణాలత, హిందూమతి, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యాం ఆశయ సాధన కోసం పాటుపడాలి

*చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త*

స్వర్గీయ మల్లు స్వారాజ్యం ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పలువురు సిపిఎం నాయకులు పేర్కొన్నారు. మల్లు స్వరాజ్యం మూడో వర్ధంతి వేడుకలను స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకలు దోనూరి నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, రాగీరు కిష్టయ్య, పల్లె మధుకృష్ణ, తడక మోహన్, పొట్ట శ్రీను, కొండె శ్రీశైలం, చీరిక సంజీవరెడ్డి, అలివేలు, సప్పిడి రాఘవరెడ్డి, బత్తుల దాసు, బోయ యాదయ్య తదితరులున్నారు.

## మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే వర్గీకరణ చట్టం

*చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త*

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే నేడు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్దత లభించిందని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు. స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముందు జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. బాణా సంచాలు కాల్చి విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ అసెంబ్లీలో వర్గీకరణ బిల్లుకు చట్ట బద్దత లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, బొడ్డు శ్రావణ్‌కుమార్, బోయ దేవేందర్, ఊదరి నర్సింహ, అల్మాసిపేట కిష్టయ్య, గుడ్డేటి యాదయ్య, ఊదరి వెంకటేష్ మహాజన్, పస్తం గంగరాములు, చింతల సాయిలు, దొనకొండ కృష్ణ, ఊదరి నర్సింహ, ఎర్ర గౌతం, ఎర్ర శంకర్, బొడ్డు గణేష్, బోదుల లింగస్వామి, ఊదరి శ్రీనివాస్, బోయ సంపత్, తూర్పుంటి వంశీ, బోయ అరవింద్, బోదుల గణేష్ తదితరులున్నారు.

## ప్రజా సంక్షేమ బడ్జెట్

### కాంగ్రెస్ నేత జక్కలి అయిలయ్య యాదవ్

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 19 ప్రభాతవార్త*

ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌ను సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టాలరని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి అయిలయ్య యాదవ్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2025-26 రాష్ట్ర బడ్జెట్‌లో సుమారు లక్షా 28 వేల కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం కోసం కేటాయించిందన్నారు. సామాజిక సంక్షేమమం, పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. గ్రామాలను మరింత బలోపేతం చేయడం కోసం ఈ బడ్జెట్‌ను రూపొందించారన్నారు.

# అసెంబ్లీలో బిల్లు ఆమోదించడానికి బీసీ నాయకులు హర్షం

*తిరుమలగిరి మార్చి 19 ప్రభాతవార్త.*

అసెంబ్లీలో విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులు ఆమోదం పొందడం ఇది చరిత్రలో నిలిచి పోయే ఘట్టం అని ఈ రెండు బిల్లులను ఆమోదించినందుకు బీసీ సంక్షేమ సంఘం ప్రభుత్వానికి, ప్రతిపక్ష పార్టీలకు ధన్యవాదాలు అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం 1931లో కులగణన సర్వే నిర్వహించడం జరిగిందని, స్వాతంత్రం వచ్చిన 77 సంవత్సరాల తర్వాత బీసీ సంఘాల ఉద్యమాలు, గల్లి నుండి ఢిల్లీ దాకా అనేకరకాల పోరాటాలతో పాటు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్నటువంటి జోడోయాత్ర, జోడు న్యాయ్ యాత్రలో బీసీల యొక్క కులగణన రిజర్వేషన్లు చర్చించడం జరిగిందన్నారు. అందులో భాగంగా రాహుల్ గాంధీ దేశంలో, రాష్ట్రాలలో బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందని చెప్పి, తెలంగాణ రాష్ట్రంలో సాధారణ ఎన్నికల జరుగుతున్నప్పుడు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రస్తుత టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా బిసి డిక్లరేషన్ కామారెడ్డిలో ప్రకటించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో కులగణనతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అమలుపరుస్తామని చెప్పి ప్రకటించడం జరిగిందన్నారు. దానికి తెలంగాణ



సమాజం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఏ పార్టీ చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ కులగణనసర్వే చేసి కుల గణన సర్వేలో బీసీలు 46. 25!! గా ఉన్నారని తేల్చడం జరిగిందన్నారు. వారు ఇచ్చినటువంటి హామీ ప్రకారం విద్యా ఉద్యోగ రంగంలో ఉన్నటువంటి 29 శాతం రిజర్వేషన్లను 42 శాతంతో పాటు, రాజకీయ రంగంలో కూడా 42 అమలుపరుస్తామని చెప్పి అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లులు ప్రవేశపెట్టి అది ఆమోదం పొందే విధంగా అన్ని రాజకీయ పార్టీలు కూడా మద్దతు తెలపడం సంతోషకరమని అన్నారుఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులు వంగరి బ్రహ్మం, చింతకింది మురళి, చింతకింది సోమనారాయణ, గూడూరు వెంకన్న, దుస్సా రామ్మూర్తి, పులిమామిడి బిక్షం, శీలం ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలను అమలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

*.నూతనకల్.. మార్చి 19 ప్రభాత వార్త.*

.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసరావు కి మెమోరాండమును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎండిపోయిన పొలాలకు ఎకరానికి ఒక్కంటికి 25వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, నూతనకల్ నుండి వెంకేపల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని, చిల్పకుంట్లలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలను గుర్తించి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ



సభ్యులు కే యాదగిరిరావు, మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, మండల నాయకులు బొజ్జ శ్రీనివాస్, తొట్ల లింగయ్య, బత్తుల జనార్ధన్, కూసు సైదులు, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, బత్తుల తిరుమలేశు, ఉప్పుల పరమేశు, గజ్జల కృష్ణారెడ్డి, భువనగిరి లింగయ్య, అలిపురం శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి శ్రీకాంత్, బత్తుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న ఉపాధి ప్రజావేదిక

*త్రిపురారం. ప్రభాతవార్త:*



మహాత్మ గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వహణలో భాగంగా పథక పారదర్శక నిర్వహణ కొరకు ప్రజా భాగస్వామ్యం తో నిర్వహించే సామాజిక తనిఖీల్లో భాగంగా01042023 నుండి3103 2024 వరకు సుమారు రూ4.30 కోట్లతో చేపట్టిన కోట్లతో చేపట్టిన 390 పనులకు 14వ విడత సామాజిక తనిఖీలు ఈనెల 10 నుండి 21 వరకు ఆయా గ్రామాల్లో సామాజికతనిఖీ బృందాలు పనుల పరిశీలన చేశాయి. సామాజిక తనిఖీల్లో భాగంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల నివేదికలపై ఈనెల 22న ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. ఆమె వెంట ఏపీవో శ్యామల ఉన్నారు

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

*త్రిపురారం. ప్రభాతవార్త:*



మండలంలోని అల్వాల్ పాడ్ గ్రామంలో వేంచేసి ఉన్న యాదవుల ఆరాధ్యదైవం గంగమ్మ తల్లి ని దర్శించుకుని బుధవారం బు సిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బు సిరెడ్డి పాండురంగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆయన ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బొ లిగొర్ల సైదులు, మాజీ సర్పంచ్ చెవుల రామయ్య, గుడిపాటి వెంకన్న, మట్టయ్య, చంద్రయ్య, రావుల శీను, లింగయ్య, వలరాజు, తిక్కన పోయిన వెంకన్న, ము నగాల సైదయ్య, రవి సందీప్ లక్ష్మయ్య, బిక్షం నాగార్జున రెడ్డి, శివారెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.

# మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమాలు చేయాలి

*వేములపల్లి,మార్చ్ 19ప్రభాతవార్త*

:తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చేసిన ఉద్యమాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆ నాడు దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు నడిపారన్నారు. ఆయుధాన్ని చేత పట్టి పీడిత ప్రజల కోసం ఉద్యమాలు నడిపి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని కొనియాడారు. రజాకారులకు, దొరలకు, భూస్వాములకు దడ పుట్టించి వీరవనితగా నిలిచారన్నారు. చెప్పారు. నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఆమె స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు పునాదివేయాలన్నారు. ప్రజా ఉద్యమాలు బలంగా జరిగినప్పుడే మల్లు స్వరాజ్యం కు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు శీలం పెద్ద పద్మ, కోడి రెక్క లక్ష్మమ్మ, కోడి రెక్క సైదమ్మ, కోడి రెక్క శైలజ, తిరుమల జానకమ్మ, సిఐటియు మండల కమిటీ కన్వీనర్ కోడి రెక్క వెంకన్న, కోడి రెక్క మట్టయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## డీలర్లు అవకతవకలకు పాల్పడితే చర్యలు

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*



సామాన్యులకి నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సివిల్ సప్లై అధికారులతో, హుజూర్నగర్ డివిజన్ లోని 7 మండలాల రేషన్ డీలర్ల అధ్యక్ష, కార్యదర్శులతో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు డీలర్ల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకి ఒక్కసారి రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహిస్తామని అప్పుడు వారి సమస్యలను తమకు ప్రత్యక్షంగా తెలియపరిస్తే ఒక్కొక్క సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. రేషన్ డీలర్లు రాజకీయ పార్టీల సమావేశాలకి హాజరు కాకూడదని తెలిపారు. రేషన్ డీలర్లు విధి నిర్వహణలో అవకతవకలకి పాల్పడితే డీలర్ షిప్ రద్దు చేయటం జరుగుతుందని, క్రిమినల్ కేసు లాంటి కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఎస్ ఓ రాజేశ్వర్, డి యమ్ ప్రసాద్, ఏ సి ఎస్ ఓ శ్రీనివాస రెడ్డి, రేషన్ డీలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బీసీ కుల గణన శాసనసభ ఆమోదించడం చారిత్రాత్మకం

*తుంగతుర్తి మార్చి 19 ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణ తో పాటు బీసీ కుల గణనను రాష్ట్ర శాసనసభ ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం అని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ. బిసి కుల గణన చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు మాదిగ జాతి ఔన్నత్యాన్ని వివరిస్తూ సమాజానికి చేసిన మేలు వివరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్వహించడం వల్ల మాదిగ జాతి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు దిశా నిర్దేశం చేసిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి వర్గీకరణ కోసం కమిషన్ ప్రకటించిందని అన్నారు. దానితోపాటు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి త్వరితగతిన ఎస్సీ వర్గీకరణ చేసి రాష్ట్ర శాసన సభ చేత ఆమోదించడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన వల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కే అవకాశం ఉందన్నారు. అంతేకాక దశాబ్దాల కాలంగా అన్ని రంగాల్లో మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడంతో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. బీసీ ఎస్సీ కులాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోటే సాధ్యమైతుందని అన్నారు.



## ప్రజా ఆశలపై నీళ్లు చల్లిన ప్రజా వ్యతిరేక బడ్జెట్

*. తుంగతుర్తి మార్చి 19 ప్రభాతవార్త*

శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశలపై నీళ్ల చల్లే విధంగా ఉందని మాజీ ఎంపీపీ గుండా గాని కవిత రాములు గౌడ్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని విమర్శించారు. బడ్జెట్లో ప్రతి రంగానికి ప్రతి వర్గానికి వెన్నుపోటు మోసం చేసే విధంగా బడ్జెట్ ఉందని అన్నారు. ఆటో డ్రైవర్ నుండి అన్నదాత వరకు అందరిని మోసం చేసిన ఘనతకాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అనిఅన్నారు మహిళలకు వృద్ధులకు ఇచ్చిన హామీలపై బడ్జెట్లో ఎలాంటి ప్రస్తావన లేదన్నారు. నిరుద్యోగ భృతి తులం బంగారం తదితర వాటిపై ప్రస్తావనలేదని అన్నారు. ఆరు గ్యారెంటీలకు బడ్జెట్లో సరైన విధంగా నిధులు కేటాయించలేదని అన్నారుశాసన సభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజల ఆశల పై నీళ్లు చెల్లినట్టుగా ఉందని. కాంగ్రెస్ ప్రభుత్వం 100రోజుల్లో పూర్తి చేస్తానని చెప్పిన ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి 2500ఆర్థిక సహాయం. ఆసరా పెన్షన్ 4000. గురించి కాని కళ్యా నాలక్ష్మి లో తులం బంగారం స్కీమ్ లాంటి పథకాల అమలుకు సరిపడా నిధులుకేటాయించ లేదని విద్య. వైద్య రంగాలకు కూడా సరిపడా నిధులు కేటాయించ లేదని అన్నారు. ఇది ప్రజల ఆశలను నీరు గార్చే బడ్జెట్ అన్నారు. రాములు గౌడ్. సాయిల్ గౌడ్. రమేష్ నాగమల్లు వెంకటేష్ సాయికిరణ్. కొండగడుపుల వెంకటేష్. అఖిల్ తదితరులు పాల్గొన్నారు..



# ప్రభుత్వం ధాన్యంకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

*కోదాడ, మార్చి 19, ప్రభాతవార్త:* ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు ప్రసాద్ లు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని తమ్మరలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోదాడ మండల నాలుగో మహాసభల సందర్భంగా రైతు సంఘం జెండాను ఆవిష్కరించి వారు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగ సమస్యలను పరిష్కరించి రైతులను అన్ని



విధాలుగా ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగి రెండు లక్షల రుణమాఫీ కాని మిగిలిపోయిన రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలన్నారు. రైతు భరోసా నిధులు పూర్తిస్థాయిలో నేటి వరకు జమ కాలేదని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. సాగర్ ఆయకట్టు చివరి భూములకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, రైతు సంఘం సహాయ కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి, పోతురాజు రాజేశ్వరరావు, దంతాల శేషయ్య, కొండ కోటేశ్వరరావు, రామకృష్ణ, బత్తినేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా నర్రా శీపాల్‌రెడ్డి

*మునగాల మార్చి 19 ప్రభాతవార్త* కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ అన్నారు.మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముకుందాపురం గ్రామానికి చెందిన నర్రా శీపాల్ రెడ్డికి కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, కోదాడ నియోజకవర్గ కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాతంగి బసవయ్య చేతుల మీదుగా కిసాన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా నియామక పత్రం అందజేశారు.అనంతరం నర్రా. శ్రీపాల్



రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన రైతులకు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు మాతంగి బసవయ్య, ఐఎన్టిసి కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వెనేపల్లి వీరబాబు, జల్లా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం కు ఘనంగా నివాళులు

*మునగాల మార్చి 19 ప్రభాతవార్త* వీర తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సుందరయ్య స్మారక భవనము లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, చందా చంద్రయ్య,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం వర్ధంతి సభ ను చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుల బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం నిజం రాజు రాచరిక పాలన, దొరల భూస్వాముల వెట్టి చాకిరి వ్యతిరేకంగా మట్టి మనసుల గుండె చప్పుడై సమ సమాజం కోసం సాయుధ పోరు సమరమై దొరల పెత్తందారు విధానాన్ని నేలా కూల్చిన మహా వీర వనిత మల్లు స్వరాజ్యం అని అన్నారు. నేటి యువతకు ఆమె జీవితం ఆదర్శప్రాయం నేటి పాలకుల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత



పనిచేయాల్సి న అవసరం ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బి కృష్ణారెడ్డి, ఎస్ పిచ్చయ్య, డి ఉపేందర్, జి మల్లారెడ్డి, ఎన్ సైదులు, బి సుందరయ్య, ఎస్ నాగరాజు, కె ఈదయ్య, తదితరులు పాల్గొన్నారు

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

*మునగాల మార్చి 19 ప్రభాతవార్త* మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పిల ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎం.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు,లు మాట్లాడుతూ, మాదిగల మండే గుండె చప్పుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడిరాష్ట్రంలో గడచిన 30 సంవత్సరాలుగా ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఇట్టి పోరాటంలో ఎన్నో అవమానాలు ఎన్నో ఆటుపోట్లు ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని గమ్యాన్ని చేరుకొని విజయాన్ని సాధించార న్నారు. ఉద్యమంలో అమరులు అయినా మాదిగ అమరవీరులకు ఈ విజయాన్నిఅంకితం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో



ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య,ఎం.ఎస్.పి. మండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీను, గద్దల అశోక్ ,ములుగూరి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల క్షీరాభిషేకం

*నడిగూడెం, మార్చి 19, ప్రభాతవార్త:* కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం జరుగుతుందనిమండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్ అన్నారు.రాష్ట్ర శాసనసభలో ఎస్సీ ల వర్గీకరణను ఆమోదించటం పట్ల బుధవారం నడిగూడెంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మంత్రి,ఎస్సీల వర్గీకరణ ఏక సభ్య కమిషన్ చైర్మన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎస్సీల వర్గీకరణ కోసం 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంను గుర్తించి మాదిగల చిరకాల వాంఛ అయిన ఎస్సీల వర్గీకరణ ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంద న్నారు. .ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేష న్లు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వమే కల్పించిందని, ఇప్పుడు బీసీలకు 42 శాతం విద్యా,ఉద్యోగాలలో అవకాశాలు కల్పించేం దుకు శాసనసభలో బిల్లు ఆమోదించటం,ఎస్సీల వర్గీకరణ బిల్లు ఆమోదించటం,2026 సంవత్స రంలో జనాభా లెక్కల మేరకు ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచుతామని తెలియజేయడంతో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షపాతిగా రుజువు చేసుకుం దన్నారు. ఎస్సీల వర్గీకరణ,బీసీల రిజర్వేషన్ శాతం పెంపుకు కృషి చేసిన రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రాష్ట్ర మంత్రి మండలి సభ్యులకు ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనార్టీలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కరివిరాల మాజీ సర్పంచ్ పాతకోట్ల నాగేశ్వరరావు, శ్రీరంగాపురం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోపాలదాసు గోవిందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంభంపాటి శ్రీనివాస్, మాతంగి మాధవరావు, నూకపంగు వెంకటేశ్వర్లు, లంజపల్లి సైదులు,చేకూరి కృష్ణ,విమలపంగు సుదర్శన్,బొడ్డుపల్లి పిచ్చయ్య, పల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి



*అనంతగిరి మార్చి 19 ప్రభాత వార్త:* ఈ నెల 121తేదీ నుంచి ఏప్రిల్ 2 తేదీ వరకు జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యా శాఖ అధికారి తల్లాడ శ్రీనివాసరావు తెలిపారు. పదో తరగతి పరీక్షల ఏర్పాట్లు గురించి వివరించారు. మండల వ్యాప్తంగా 7జిల్లా పరిషత్ పాఠశాలలు ఉండగా పరీక్ష రాసేందుకు 137 మంది విద్యార్థులు హాజరు కానున్నారని చెప్పారు. ఐదు పాఠశాలలకు మండల పరిధిలోని త్రిపురవరం హై స్కూల్లో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా రెండు పాఠశాలకు గాను నడిగూడెం మండల కేంద్రంలో పరీక్షలు జరుగుతాయన్నారు.ప్రతి రోజు ఉదయం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు.విద్యార్థులు పరీక్షకు సకాలంలో హాజరు కావాలన్నారు.విద్యుత్, వైద్య,రెవెన్యూ,పోలీస్‌శాఖల సహకారంతో పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తాగునీరు,మరుగుదొడ్లు, విద్యుత్‌సౌకర్యం అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.విద్యార్థులు నేరుగా నెట్ ద్వారా హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.హాల్ టికెట్‌పై హెచ్ ఎం సంతకం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలనూ అనుమతించడం లేదన్నారు. హాల్ టికెట్,పెన్ ప్రతి విద్యార్థి వెంట తెచ్చుకోవాలన్నారు.పరీక్ష నిర్వహణకు 7 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు.విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా సమయానికి ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.పదో తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలన్నారు.విద్యార్థుల ఆసక్తులు,అవసరాలు, సామర్థ్యాలు, అర్హతలను అనుసరించి భవిష్యత్ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులందరికీ పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల సంబరాలు



*కోదాడ, మార్చి 19, ప్రభాతవార్త:* అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ దక్షి ణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని మార్కెట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని బాణాసంచా కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చింతబాబు మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా తమ జాతి వర్గీకరణ కోసం పోరాడుతున్నదని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, కార్యదర్శి స్వామి, నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు, కోదాడ పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని, వెంకటి, సోమపంగు శీను, కుడుముల కళ్యాణ్, చంటి,రాజా పాల్గొన్నారు.

## విద్యార్థులు భయం వీడాలి

*నడిగూడెం, మార్చ్ 19, ప్రభాతవార్త:* పదవ తరగతి విద్యార్థులు ఫైనల్ ఎగ్జామ్స్ ప్రశాంతమైన వాతావరణం లో పరీక్షలు రాయాలని మండలం లోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సులోచన అన్నారు.పాఠశాల పూర్వ విద్యార్థులు తరుణ్, గిరి లు పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణి కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల భయం వీడి పరీక్షలు సిద్ధం కావాలని అన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరయ్య,సైదులు,లక్షి ్మ,మల్లిక, వైదేహి,రమ్య, నాగమణి, రజియా,కరుణ,కుమారి,త్రివేణి,జ్యోతి పాల్గొన్నారు.

# స్మశాన వాటిక లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

*భువనగిరి రూరల్ మార్చి 19 ప్రభాతవార్త*



:భువనగిరి మున్సిపల్ పరిధిలోని స్మశాన వాటిక లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణములోని అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన స్మశాన వాటికలలో ఉన్నటువంటి చెత్త చెదారము, గడ్డి, పిచ్చి చెట్లను, సమాదుల చుట్టు ఉన్నటువంటి వ్యర్థాలను తొలగించి మున్సిపాలిటి హరితహారం, శానిటేషన్ ద్వారా కార్మికులతో శుభ్రం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, మాజీ కౌన్సిలర్ లు చందా మహేందర్ గుప్తా, ఉదయగిరి విజయ్ కుమార్,బొర్ర రాకేష్, బీజేపీ నాయకులు: నీలం రమేష్ ,నల్ల మాస వెంకటేశ్వర్లు, నువ్వాల నర్సింహా, ఉడుత భాస్కర్ ,తుమ్మల నగేష్, కొలిచెలిమి మల్లికార్జున్, మంగు నర్సింహా రావు , తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు

*గుండాల, మార్చి 19 ప్రభాతవార్త*

: మండలంలోని వస్త్రాకొండూర్ గ్రామానికి చెందిన సుంకరి మహేష్ ఇటీవలే మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ సమీపంలో బైక్ యాక్సిడెంట్లో మృతి చెందారు .ఈసందర్భంగా తన టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు మహేష్ స్వగృహానికి చేరుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 8500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు .ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకుడు పిట్టల పూర్ణచందర్, ఉపాధ్యాయులు వీర మల్లసోమన్న, సురారపు నరేష్ ,పాలబిందెల రాములు, బట్టమేకల రాజమల్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థినిఅభినందించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు



రామన్నపేట, మార్చి 19 ప్రభాతవార్త

రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలు హైదరాబాద్ లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు నిర్వహించారు . ఈ పోటీలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని శ్రీ లక్ష్మీ ్ర చందన ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.శ్రీ లక్ష్మీ ్ర చందన తల్లిదండ్రులు వెలుగు చంద్ర శేఖర్ లింగమని గ్రామం ఎలికట్టే ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు మార్చి 28, 29, 30 న ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో బిలాయి జిల్లా లో జరగబోయే జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు . ఎంపికైన విద్యార్థినిని కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి , రామిని రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ లు కాంగ్రెస్ నాయకులు అభినందించారు

# ఎండిన వరి పంటకు ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి

*గుండాల, మార్చి 19 ప్రభాతవార్త:*

మండలంలో ఎండిపోయిన వరి పంట పొలాలకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నూనెగూడెంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధులు సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సమావేశంలో మద్దెపురం రాజు మాట్లాడుతూ మండలంలో దాదాపు వందలాది ఎకరాలకు పైగా వరి పంట నీరు లేక ఎండిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు.వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి నోటి కాడికి వచ్చే దశలో వరి ఎండిపోతుంటే రైతులు ఎండిపోయిన పొలాలను చూసి తల్లడిల్లుతున్నారన్నారు. ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా గత 30 రోజులుగా రైతులు పంట పొలాలు ఎండిపోయి ఆవేదన పడుతుంటే స్థానిక ప్రజా ప్రతినిధులకు,జిల్లా అధికారులకు రైతుల



గోస,వారి బాధ కనీసం వినిపియడం లేదన నిప్రశ్నించారు. ప్రభుత్వము ఇప్పటికైనా బేషజాలకు పోకుండా ఎండిన పంట పొలాలను వ్యవసాయ, రెవిన్యూ, ప్రణాళిక శాఖ అధికారులు పరిశీలన చేసి ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా చెరువులు నింపితే పశువులకు,మేకలకు,గేదెలకు, గొర్రెలకు తాగడానికి నీళ్ల కూడా అందించవచ్చుని ,ప్రభుత్వము ఇప్పటికైనా నీళ్ల అందించడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ,మల్లెబోయిన బాలయ్య,తూనం సైదులు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతి పై దాడి, అత్యాచారయత్నం ముగ్గురిపై కేసు నమోదు

*హుజూర్ నగర్ ప్రభాతవార్త:*

యువతిపై దాడి చేసి శారీరకంగా కలవాలని బెదిరించి గాయపరిచిన కేసులో ఇద్దరు యువకులతో పాటు ఒక మహిళతో కలిపి ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి ముత్తయ్య బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణంలోని స్వామి రోజాకు బాధిత మహిళ స్నేహితురాలు అని ఆమెకు రోజా వల్ల తన స్నేహితుడు నూక తొట్టి ప్రమోద్ కుమార్ తో ఇటీవల పరిచయం ఏర్పడిందన్నారు. అలా ప్రమోద్ కుమార్ తో యువతీకి సాన్నిహిత్యం ఏర్పడిందన్నారు. ఇలా ఆమెతో స్నేహం పెంచుకొని ఈనెల 7న యువతి ని మధ్యాహ్న వేళ కలిసిన ప్రమోద్ కుమార్ మాట్లాడు కుందామంటూ చెప్పి అమాయకపు మాటలతో నమ్మించి పట్టణం లోని ఎస్ వి లాడ్జికి తీసుకువెళ్లి కబుర్లు చెబుతూ యువతికి మద్యం తాగించి మత్తులోకి జారుకోగానే ఆమె పై అఘాయిత్యం చేసి ఆమె తనతో నగ్నంగా ఉన్న ఫోటోలు సెల్ ఫోన్ ద్వారా చిత్రీకరించి తాను ఎప్పుడు రమ్మంటే అప్పుడు తన వద్దకు వచ్చి కలుస్తుండాలని అని లేకపోతే తనతో కలిసి ఉండగా తాను తీసిన ఆమె అశ్లీలం గా ఉన్న ఫోటోలు బయట పెట్టి పరువు తీస్తానని బెదిరించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కొన్ని రోజుల తర్వాత ఈనెల 18న యువతి స్నేహితురాలైన స్వామి రోజా నూక తోట్టి ప్రమోద్ కుమార్ తో పాటు మరొక స్నేహితుడు లచ్చిమల్ల హరీష్ తో కలసి బాధిత యువతిని సరదాగా అలా వెళ్లొద్దామంటూ కారులో ఎక్కిం చుకొని పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ ప్రాంతంలో ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి తీసుకు వెళ్లారన్నారు. అక్కడ రోజా బాధిత యువతిని నూక తొట్టి ప్రమోద్, లచ్చిమల్ల హరీష్ లతో శారీరకంగా కలవాలని కోరగా అందుకు ఆమె నిరా కరించడంతో ముగ్గురు కలిసి దాడి చేసి గాయపరిచారని బాధిత యువతి ఫిర్యాదు చేయగా నిందితులైన స్వామి రోజా, నూక తొట్టి ప్రమోద్ కుమార్, లచ్చిమల్ల హరీష్ లపై కేసును నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# విద్యార్థులకు ఎగ్జామినేషన్ మెటీరియల్ పంపిణీ

*రాయికల్ ప్రభాతవార్త:*

రాయికల్మండలం లోని మూట పెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మాజీ సర్పంచ్ మండ రమేష్ గారు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు కంపాస్ బాక్స్ మరియు ఇతర ఎగ్జామినేషన్ మెటీరియల్ అందజేయడం జరిగింది

# నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

*భువనగిరి, మార్చి 19ప్రభాతవార్త*

: ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరు పేద మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణి చేశారు .బుధవారం ఆయన జాగృతి విద్యసంస్థల అధినేత సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకోని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుం బాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైద రాబాద్ వారి సౌజన్యంతో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ ల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని,ఇస్లాంపూర మసీదు వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాగృతి విద్యా సంస్థ ల అధినేత డా.బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని, అందుకు తన వంతు సహాయ





సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. ౹.ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.ఇస్తియాక్ అహ్మద్,ఎండీ కామ్రాన్ హుస్సేన్ ,ఎండీ.మొఖ్తా, ఎండీ .సలీం,సయ్యద్ షకీల్ ,ఖాజాపాషా, నాజ్ రిదా నాజ్,ఇమ్రాన్ ఖాన్, మొఖ్తార్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# మ్మెల్సీ ని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు.

*మాడుగులపల్లి, మార్చి 19ప్రభాత వార్త*

ఎమ్మెల్యే కోటాలో, ఎమ్మెల్సీ గా ఎంపికైన కేతావత్ శంకర్ నాయక్ ను మంత్రి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు పుల్లెం ల సైదులు. ఈ సందర్బంగా మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి నట్లు మాడుగుల పల్లి మండల అభివృద్ధి కి సహకరించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాడుగులపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న, నరేష్, వెంకన్న, శంకర్ రెడ్డి, జానకి రామ్, కోటేష్ తదితరులున్నారు.



# మృతుని కుటుంబానికి సిపిఎం పార్టీ ఆర్థిక సాయం

*ఆత్మకూరు(ఎం) మార్చి 19 ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన సిపిఎం సీనియర్ కార్యకర్త రాగటి ఆదినారాయణ గౌడ్ ఇటీవల మృతి చెందాడు.మృతుని కుటుంబానికి రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి బుధవారం నివాళులు అర్పించి జోహార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్, మండల కార్యదర్శి వేముల బిక్షం, గ్రామ శాఖ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, నాయకులు చెరుకు మల్లేశం గౌడ్, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కందడి వెంకట్ రెడ్డి, రాగటి నరసింహా గౌడ్, రచ్చ బిక్షపతి, సీనియర్ జర్నలిస్ట్ ఎలిమినేటి నగేష్ తదితరులు పాల్గొన్నారు